ANDHRA JYOTI, Vijayawada Regd No. H 543

ఉదయం

12/1/51

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 9 : సంచిక 21 | విజయవాడ, జులై 21, 1968 ఆదివారం | 8 పేజీలు : 15 పైసలు

చందా రేట్లు

ఏజెంట్ ద్వారా పోస్టు ద్వారా
రూ. పై. రూ. పై.
ఒక మాసానికి 3-75 5-00
మూడు మాసాలకు 11-25 15-00
ఆరు మాసాలకు 22-50 30-00
సంవత్సరానికి 45-00 60-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

కమనీయమైన రంగులలో
*కంచి
*ధర్మవరం
*బెంగుళూరు
*బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు బీసంటు రోడ్డు
శిష్టాలక్ష్మీపతిశాస్త్రి కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు

ప్రధానికి కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకుల లేఖ

పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధాల సరఫరా పట్ల పార్లమెంట్ విచారాన్ని వ్యక్తంచేయాలని సూచన

సాబా సమస్యపై చర్చలు

"వైఫల్యం కావడం దురదృష్టకరం"

అయితే దీన్ని ఫిలిప్పీన్స్ తీవ్రమైనదిగా పరిగణించదని మలేసియా ప్రధాని ఆశాభావం

పాలం విమానాశ్రయంలో టుంకు అబ్దుల్ రహ్మాన్‌కు భారత ప్రధాని ఇందిర ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, జులై 20—

సాబా సమస్యపై మలేసియా, ఫిలిప్పీన్సుల మధ్య చర్చలు విఫలం కావడం దురదృష్టకరమని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేడిక్కడ చెప్పారు.

లండన్ నుంచి ఖట్మండూ వెడుతూ ఇక్కడ ఆగిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని ఫిలిప్పీన్స్ తీవ్రమైనదిగా తీసుకొనబోదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పాలం విమానాశ్రయం వద్ద మలేసియా ప్రధానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, విదేశ కార్యాలయాల సిబ్బంది స్వాగతం చెప్పారు.

అందరికీ ఆసక్తికరమైన అంశాలను గురించి తమ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరపగలనని టుంకు అబ్దుల్ రహ్మాన్ అన్నారు.

సాబాపై పూర్తి అధికారాలు వున్న బ్రిటిష్ ప్రభుత్వం దాన్ని తమకు స్వాధీనం చేసినదని ఆయన చెప్పారు.

తన ఇష్టపూర్వకంగానే సాబా మలేసియాలో చేరినదని ఆయన చెప్పారు. సాబా సమస్యపై చర్చల వైఫల్యాన్ని ఫిలిప్పీన్సు తీవ్రమైనట్టిదిగా పరిగణించలేదన్న ఆశాభావాన్ని టుంకు వ్యక్తం చేశారు.

మలేసియాలో తిరిగి కమ్యూనిస్టు దౌర్జన్యాలు చెలరేగడాన్ని గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కమ్యూనిస్టులను చాలవరకు అణచివేసినప్పటికీ, వారిని పూర్తిగా తుడిచిపెట్టడం జరగదని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టులను ఎదుర్కొనడానికి సైనిక బలగాన్ని పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు శ్రీ టుంకు అబ్దుల్ రహ్మాన్ తెలియజేశారు.

1971 లో బ్రిటిష్ సేనల ఉపసంహరణ తర్వాత ఆగ్నేయాసియా రక్షణకు తీసుకొనవున్న చర్యలను గురించి వివరిస్తూ గత మాసంలో అయిదు రాజ్యాల మధ్య ప్రారంభమైన చర్చలు కొనసాగగలవని అన్నారు.

ఈ దేశాల మధ్య ఒక ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ నాథ్ పాయ్ తీర్మానంపై ప్రభుత్వం వైఖరిని ఆదివారం మధ్యాహ్నంలోగా తెలపాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 20—

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాకు సోవియెట్ నిర్ణయంపట్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించాలన్న తమ వాదనను పునరుద్ఘాటిస్తూ నాన్-కమ్యూనిస్టు ప్రతిపక్షాల నాయకులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి ఒక లేఖ పంపారు.

ఈ విషయమై ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ నోటీసు ఇచ్చిన తీర్మానాన్ని తాము బలపరుస్తున్నట్టు వారు తెలియజేశారు.

తమ లేఖకు రేపు మధ్యాహ్నంలోగా సమాధాన మివ్వాలని వారు ప్రధానిని కోరారు.

అనుకూలంగా సమాధానం రాకపోతే ప్రతిపక్షాలు తిరిగి విడివిడిగా, సంయుక్తంగా సమావేశమై తమ విధానాన్ని నిర్ణయిస్తాయి.

సోవియెట్ నిర్ణయాన్ని ముందుగా గ్రహించడంలో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించే దృష్టితో ఈ ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని బలపరచగలవని భావిస్తున్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుని తీర్మానం పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాకు సోవియెట్ నిర్ణయంపట్ల విచారాన్ని వ్యక్తపరచాలని కోరుతున్నది. సోవియెట్ చర్య ఇండియా భద్రతకు, ఉపఖండం శాంతికి ముప్పు అని తీర్మానం పేర్కొంటున్నది.

ప్రధాని పంపిన లేఖమీద సంతకాలు చేసిన ప్రతిపక్షాల నాయకులు వీరు: శ్రీయుతులు జె. బి. కృపలానీ, ఎం. ఆర్. మసానీ (స్వతంత్ర), పి. వి. కాత్కి (ఇండిపెండెంట్) ఎ. బి. వాజ్‌పాయ్, (జనసంఘం) ఎస్. ఎం. జోషీ పి. ఎస్. పి.), త్రిదిబ్‌కుమార్ చౌదరి (ఆర్. ఎస్. పి.) హేమదాసువా పి. ఎస్. పి.

ఈ లేఖ ఇలా తెల్పుతున్నది:—

"నిన్న సాయంత్రం మీరో చర్చలు జరిపిన సందర్భంలో ఇండియా కమ్యూనిస్టు పార్టీ మినహాగా, తక్కిన అన్ని ప్రతిపక్షాల ప్రతినిధులు శ్రీ నాథ్‌పాయ్ నోటీసు ఇచ్చిన తీర్మానాన్ని బలపరచారు. అఖిల పక్ష సమావేశంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రతి పలిస్తున్న ఆతీర్మానాన్ని బలపరచాలని కూడా మిమ్ము మేము కోరాము.

"ఆ విషయాన్ని పరిశీలించడానికి కొంత వ్యవధి కావాలని మీరు చెప్పారు. ప్రభుత్వం ఈపాటికి నిర్ణయానికి వచ్చివుండగలదని మేము భావిస్తున్నాము.

"రేపు మధ్యాహ్నంలోగా శ్రీ నాథ్‌పాయి ద్వారా మీద సమాధానాన్ని పంపితే మేము ఎంతో కృతజ్ఞులం కాగలము. ఏమైనప్పటికి ఈ సమస్యపై తొలిరోజుననే చర్చ జరగాలని మేము కోరుతున్నాము."

ప్రతిపక్షాల నాయకుల సమావేశంలో దాదాపు గంటసేపు జరిగినదర్భలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేసి, సోవియెట్ ఆయుధాల భరవరాపట్ల పెత్తనపు చూపుతున్న కొన్నివర్గాల వైఖరులను విమర్శించారు.

సోవియెట్ వైఖరిలో మార్పులు గురించి ప్రతిపక్షం వదేవదేచేసిన హెచ్చరికలను ప్రభుత్వం ఉపేక్షించిందని ఆయనఅన్నారు.

ఆర్థిక, రక్షణ రంగాలలో సోవియెట్ యూనియన్‌పై ప్రభుత్వం మరింతగా ఆధారపడుతున్నదని ఆయన చెప్పారు.

పశ్చిమ ఆసియాపట్ల, వియత్నాంపట్ల సోవియట్ అనుకూల వైఖరులను ప్రభుత్వం అవలంబించిందనికూడా ఆయన విమర్శించాడు.

తన వాణిజ్యాన్నికూడా సోవియట్ యూనియన్ వైపుకు ఇండియా మళ్ళించిందని, అందుచేత ఇండియా తన ప్రాబల్యంలోనే వుండగలదని రష్యాభావించిందని శ్రీమసానీ అన్నాడు.

మూడు తలలు గల ఆడ శిశువు

ఖట్మండూ, జులై 20— ఇక్కడికి సమీపంలోని కుపుండేల్ గ్రామంలో ఒక నేపాలీ స్త్రీ, మూడు తలలు గల ఆడ పిల్లను ప్రసవించింది.

అదనంగా వున్న రెండు తలలు, మామూలు తల కంటే కొంచెం పెద్దవిగా వున్నవని, వాటిపై కళ్ళు, ముక్కు స్వరూపం అస్పష్టంగా వున్నవని జాతీయ వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రభుత్వం సిబ్బంది సంయుక్త సమ్మె

కేంద్ర సమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 20— కనీస వేతనం, మూలవేతనంతో కరువు భత్యం కలపడం, జీవన వ్యయసూచిక కనుగుణంగా కరువు భత్యం మొదలైన కోర్కెల సాధనకు ప్రభుత్వం సిబ్బంది తలపెట్టిన సంయుక్త సమ్మెకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య జాతీయ కార్యవర్గం గతరాత్రి ఇక్కడ నిర్ణయించింది.

సమ్మె వివరాలు, ప్రారంభించేతేదీ జులై 21వ తేదీన, ఇతర అఖిలభారత సంస్థలలో సంప్రదించి నిర్ణయిస్తారు. అది నిరవధిక సమ్మెగా ఉంటుందనుకుంటున్నారు.

సాధారణసమ్మె నవంబరులో జరగవచ్చునని సమాఖ్య ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

వివిధ ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రధాన కార్యదర్శులు జులై 25 న ఇక్కడ సమావేశం కాబోతున్నారు. పరిస్థితిని సమీక్షించి, ఉమ్మడి కోర్కెలను ఆ సమావేశంలో రూపొందిస్తారు.

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్, అఖిలభారత రక్షణశాఖోద్యోగుల సమాఖ్య నెప్టెంబరు 11 వ తేదీన లాంఛన సమ్మెకు పిలుపునిచ్చాయి. కాని ఈ సమాఖ్య అందులో చేరడంలేదు.

సెనెటర్ కెనెడీ హంతకుడు సిర్హాన్ సిర్హాన్‌పై విచారణ

ఆగస్టు రెండవతేదీ వరకు వాయిదా

లాస్‌ఏంజెల్స్, జులై 20— సెనెటర్ రాబర్ట్ కెనెడీ హంతకుడు సిర్హాన్‌సిర్హాన్‌పై విచారణను ఆగస్టు రెండవ తేదీవరకు వాయిదా వేశారు.

ఈ లోపల సిర్హాన్ సిర్హాన్‌కు మన స్తత్వ వేత్తలు పరీక్ష చేస్తారు.

పత్రికల అజమాయిషీకి ఆంధ్ర ప్రభుత్వం చర్య

అనుచితమైనదని అఖిల భారత పర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుని విమర్శ

బొంబాయి, జులై 20—

లక్ష్యం ఎంత ప్రశంసనీయమైనదైనప్పటికి, పత్రికలపై "అజమాయిషీ"కి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించడం ఏ మాత్రం ఉచితం కాదని అఖిలభారత పర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. భూషణరావు నేడిక్కడ వివరించారు.

సెలక్టు కమిటీకి నివేదించబడిన ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక అధికారాల (ప్రెస్) బిల్లుపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ భూషణరావు ఒక పత్రిక ప్రకటనలో పై విధంగా పేర్కొన్నారు.

ప్రజల శ్రేయస్సు, నైతిక ప్రమాణాలు మెరుగుపడాలని దృష్ట్యా పత్రికలపై అజమాయిషీ విధించడానికి ఈ చర్యను ఉద్దేశించిన పక్షంలో, పతనత్వ ప్రేరణను పోహదం కలిగించే వ్రాతలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటికే తగినన్ని అధికారాలు కలవని అయన అన్నారు.

"అనారోగ్యకరమైన ధోరణులను అవలంబించిన"వనే నెపంతో ఆంధ్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని 20 వార్తా పత్రికలను బ్లాక్ లిస్టు చేయడం జరిగిందని ఈ పత్రికలకు ప్రకటనలు జారీచేయవద్దని ప్రభుత్వం లక్షంలోని అన్ని సంస్థలకు ఆదేశాలు జారీ అయినవని ఆయన వివరించారు.

ప్రభుత్వం తనఅధికారాలను ఈ విధంగా వినియోగిస్తూ వుండే కొత్తగా తంపెట్టిన బిల్లును చట్టంచేస్తే, దీని ఫలితంగా ఏమి జరుగుతుందో చెప్పడం కష్టంకావని కూడా శ్రీ రావు అన్నారు.

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలను నిషేధిస్తూ శాసనం

—పార్లమెంటులో ప్రతిపాదనకు నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 20—

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలను నిషేధిస్తూ శాసనం చేయాలని ప్రభుత్వం తుదినిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

పార్లమెంటు వచ్చే సమావేశంలో ఈ బిల్లు ప్రతిపాదనకు తనకు కొంత కాలాన్ని కేటాయించవలసిందిగా పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కోరినట్టు తెలుస్తున్నది.

కొత్త పేటెంట్ లా పై శాసనాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని కూడా వర్షాకాలం సమావేశంలో పరిశీలించగలమని ఆయన చెప్పారు.

సీనియర్ మంత్రులు ఇటీవల వరుసగా చర్చలు జరిపిన తర్వాత రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలను నిషేధిస్తూ ప్రతిపాదించదలచిన శాసనాన్ని ఉపసంహరించుకొనడం "అసాధ్యం", "అవివేకం" అని నిర్ణయించారు.

పార్టీలో ఉన్నత వర్గాలవారు ఈ బిల్లును ఉపసంహరించుకొన వలసిందిగా ప్రభుత్వంపై వత్తిడిని తెచ్చారు.

ఈ అభిప్రాయాన్నే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడా ఇటీవల తనను కలుసుకొన్న కాంగ్రెసు ఎం.పి.ల వద్ద వెల్లడించారు.

బీహార్ పి. సి. సి. అధ్యక్ష పదవికి శ్రీ ఎ. పి. శర్మ ఎన్నిక

పాట్నా, జులై 20— బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా భారత రైల్వే కార్మికుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పి. శర్మ (ఎం. పి.) నేడు ఎన్నికైనారు.

ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీ కమలనాథ్ తివారి (ఎం. పి.)ని పెద్ద మెజారిటీతో ఓడించారు.

శ్రీ శర్మకు 355 ఓట్లు రాగా శ్రీ తివారికి 90 ఓట్లు మాత్రమే వచ్చినవి. ఎనిమిది ఓట్లు చెల్లలేదు.

మొత్తం 491 మంది ప్రతినిధులలో 453 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఈ పోలింగ్‌కు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ హాజరైనారు. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ శశిరంజన్ ఈ ఫలితాన్ని ప్రకటించారు.

రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కాలేజి
ధరణికోట :: అమరావతి
ది 1-8-68 నుండి పై కళాశాలలో పి.యు.సి. (ఆర్టు&సైన్సు) బి.ఎ; బి.కాం. తరగతులతో నూతన భవనములలో అనుభవజ్ఞులైన ప్రిన్సిపాల్, లెక్చరర్లతో ప్రారంభింపబడును. ది 30-7-68 వరకు విద్యార్థుల నుండి అడ్మిషన్లు తీసుకొనబడును. హాస్టలు వసతులు కలవు. ఈ సదవకాశమును విద్యార్థులు వినియోగించుకొనగలరని ఆశించుచున్నాము.
బండ్లమూడి సుబ్బయ్య,
ప్రెసిడెంటు.

ప్రేక్షకులకు సదవకాశం!
రు. 1,116 బహుమతి
జనరంజని ఫిలింస్ వారి
చల్లని నీడ
తాతినేని రామారావు ✦ డా॥ దేవ సుబ్బయ్య, చలపతిరావు
రాయల తిలక్
పై చిత్రమును చూసి అందులో హృదయాన్ని హత్తుకొని మూడు సన్నివేశాలను, మూడు సాంకేతిక లోపాలను తెలియజేసినవారికి రు. 1,116 బహుమతి యివ్వబడును.
31 ఆగస్టు 1968 తేదీలోగా మీ సమాధానం ఈ క్రింది ఎడ్రసుకు చేరవలయును. నిర్మాతలు నిర్ణయించిన జడ్జీలదే అంతిమ నిర్ణయం.
జనరంజని ఫిలిమ్స్
18, నార్త్ బోగ్ రోడ్,
మద్రాసు – 17.







1968 జులై 21 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ బహుళ ఏకాదశి
ఏకాదశి : ఉ॥ 10.58 రోహిణి: రా॥ 11.33
వర్జ్యం : పు॥ 2.34 నుంచి 4.22 వరకు
" తె॥ 5.46 " —

1968 జులై 22 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ బహుళ ద్వాదశి
ద్వాదశి : పు॥ 1.10 మృగశిర : రా॥ 2.11
శేష వర్జ్యం : ఉ॥ 7.36 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

తెలుగులో విద్యాబోధన

త్వరితంగా చేయవలసిన పనులు కొన్ని వుంటాయి. నెమ్మదిపై, ఆనుపానులు, సాధకబాధకాలు ఆలోచించి అమలు చేయవలసినవి మరికొన్ని వుంటాయి.

మన రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ఇందుకు పూర్తిగా విరుద్ధంగా కనబడుతుంది. త్వరితంగా చేయవలసిన వాటిని ఏళ్ళ తరబడి వాయిదా వేస్తూ పోతుంది. నెమ్మదిపై చేయవలసిన వాటిని తొందరపడి చేయడానికి ఉపక్రమిస్తుంది.

ఈ రెండవ దానికొక ఉదాహరణ - కాలేజి స్థాయిలో విద్యాబోధనను తెలుగులో వచ్చే సంవత్సరంనుంచి ప్రారంభించాలని చేసిన నిర్ణయం. ఇది హానికరమైనదని, దీన్ని వాయిదా వేయాలని మొన్న రాష్ట్ర శాసన మండలిలో పలువురు సభ్యులు విమర్శించారు.

మాతృభాషలో విద్యాబోధన జరగాలనడంలో, అది జరిగినప్పుడు గాని మన ప్రాంతీయ భాషలు సంపూర్ణ వికాసం పొంద నేరవనడంలో సందేహంలేదు అయితే, అది ఎంత త్వరలో జరగవలెననన్నదే వివాదాస్పదం. ఇది ప్రభుత్వం ఒక్క కలంగీటుతో వెంటనే అమలు చేయగలిగిన సంస్కరణేనా ?

కళాశాలలలో, విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను తెలుగులో బోధించడానికి అవసరమైన ప్రామాణిక పాఠ్యగ్రంథాలు మనకిప్పుడు లేవు. వీటిని తయారుచేయడానికి ఒక సంవత్సరం వ్యవధి చాలునా ? ఏదోవిధంగా తయారుచేయడానికి ఒక సంవత్సరం కూడా అక్కరలేకపోవచ్చు కాని, నిర్దుష్టంగా, ప్రామాణికంగా రూపొందించడం అంత శీఘ్రంగా జరిపించవలసిన పనికాదు ముఖ్యంగా వైజ్ఞానిక విషయాల బోధనకు కావలసిన పారిభాషిక పదాలు తెలుగులో ఇప్పుడు లేవు. వాటిని కొత్తగా సృష్టించడానికి కొంతకాలం పడుతుంది. అంతేకాదు. తెలుగులో విద్యాబోధన చేయడానికి సమర్థులైన అధ్యాపకులు కూడా ప్రస్తుతం లేరు. ఇదేమీ ఆలోచించకుండా ప్రభుత్వం తొందరపడి వచ్చే ఏటినుంచే ఈ మార్పును అమలుచేయడం తగునా?

బోధనభాష మార్పుకు అవసరమైన చర్యలన్నీ అతిశ్రద్ధగా గైకొంటున్నట్టు శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ రాఘవులు అభయమిచ్చారు. ప్రభుత్వం శ్రద్ధాసక్తుల విలువ ఏ పాటిదో మనకు తెలిసినదే. జాతీయం చేసిన పాఠ్య పుస్తకాలు తప్పుల తడకలుగా వుంటున్నవని ఫిర్యాదులు వినవస్తున్నాయి. అంతేకాక, అవి సకాలానికి సరిపడినన్ని విద్యార్థులకు సరఫరా కాకపోవడం కూడా జరుగుతున్నది

పాఠశాలలు తెరచి నెలరోజులు దాటిపోయినా ఇంతవరకు స్కూల్‌ఫైనల్ ఇంగ్లీషు, తెలుగు పాఠ్య పుస్తకాలు ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ఊరికి సక్రమంగా అందిన పాపాన పోలేదు, టెక్స్టు పుస్తకాల ముద్రణ ఇంకా పూర్తికాకుండానే వాటి గైడ్‌పుస్తకాలు మాత్రం మార్కెట్‌లోనికి రావడం మరొక విచిత్రం?

సెకండరీ స్థాయిలోనే ప్రభుత్వపు శ్రద్ధాసక్తులు ఇంత చక్కగా వ్యక్తమౌతుండగా వచ్చే సంవత్సరానికి తెలుగులో విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించడంలో దాని శ్రద్ధాసక్తులు మరెంత చక్కగా వుంటాయో ఊహించడం కష్టమా ? పనికి మాలిన పాఠ్య పుస్తకాలను వేటినో హడావిడిగా తయారుచేసి విద్యార్థుల నెత్తిన కొట్టడం జరుగుతుందని ఆందోళన కలగడం అసహజమా ?

విద్యా విధానంలో ఇంత మౌలికమైన సంస్కరణను ఇంత తొందరపడి అమలుచేయడం ఏ విధంగాను శ్రేయస్కరం కాదు. అసలే పతనమౌతున్న విద్యా ప్రమాణాలు మరింత పతనం కావడానికి ఇది దారితీయక తప్పదు.

మధ్యప్రదేశ్‌లో మాజీ కాంగ్రెసువాదులకు పార్టీలో తిరిగి ప్రవేశం

—అయిదుగురి పేర్లకు ప్రదేశ్ కమిటీ సిఫారసు

భోపాల్, జులై 20—

కాంగ్రెసు పార్టీనుంచి వైదొలగి, తరువాత తిరిగి మాతృసంస్థలో ప్రవేశానికి దరఖాస్తుచేసిన అయిదుగురు మధ్యప్రదేశ్ అసెంబ్లీ సభ్యుల పేర్లను, పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు నిన్న ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సిఫారసు చేసింది.

శాసన సభ్యులు శ్రీయుతులు ఝుంకార్ సింగ్, మహిపాల్‌సింగ్, అనూప్‌సింగ్, కాళీచరణ్ సకర్‌గయన్, జగన్నాథ్‌ల పేర్లను మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిన్న ఏరిపోరించి. ముందుగా ఎటి షరతులు లేకుండా వారిని కాంగ్రెసులోకి చేర్చుకొనవచ్చునని కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సిఫారసు చేశాడు.

గత ఏడాది మూకుమ్మడిగా పార్టీ నుంచి వైదొలగి, రాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గ పతనానికి దోహదం చేసినవారిలో వీరు వున్నారు.

కార్యవర్గ నిర్ణయాన్ని మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని ఆయన ప్రకటిస్తూ. పార్టీ నుంచి వైదొలగిన ఈ అయిదుగురు సభ్యులలో బాలఘాట్ జిల్లాకు చెందిన శ్రీ ఝుంకార్ సింగ్ వ్రాసిన లేఖను చదివి వినిపించారు.

"కాంగ్రెసు ప్రతిష్టకు భంగం కలిగించిన తన పార్టీ మార్పిడి దర్యప్తు మిక్కిలి విచారం చెందుతున్నట్టు" శ్రీ ఝుంకార్ సింగ్ ఆ లేఖలో వివరించారు.

మాతృ సంస్థలో తిరిగి చేరడానికి అనుమతించాలని కూడా ఆ లేఖలో శ్రీ ఝుంకార్ సింగ్ అభ్యర్థించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ప్రకటన

కాంగ్రెసు నుంచి వైదొలగి, తిరిగి మాతృ సంస్థలో ప్రవేశించాలని కోరుకొన్న వారిని "బేషరతుగా" చేర్చుకొనాలన్న వారి కోర్కెను కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎన్నటికీ అంగీకరించజాలదని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెసు పార్టీ సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ సభ్యుడు శ్రీ డి. పి. మిశ్రా నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

"బేషరతుగా" చేర్చుకొనాలని పార్టీ మార్చినవారు కోరడంలో వారి అభిమతం. అన్నిరకాల వత్తిడులను తట్టుకొని, కాంగ్రెసు సంస్థకు విధేయులుగా వున్న రాష్ట్ర అసెంబ్లీలోని తక్కిన కాంగ్రెసు సభ్యులతో తమను సమానంగా పరిగణించాలనే అని శ్రీ మిశ్రా అన్నారు.

అట్టి కోర్కెను కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఎన్నటికీ ఆమోదించజాలదని ఆయన స్పష్టం చేశారు.

పార్టీలోకి తిరిగి చేరాలని అభిలషించేవారు వెంటనే ఎట్టి షరతు లేకుండా చేరాలని ఆయన చెప్పారు. చేరిన తరువాత, వారి కేసులను కాంగ్రెసు అధిష్ఠాన వర్గం పరిశీలించగలదని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్ ఎస్. వి. డి. నుంచి కమ్యూనిస్టుల ఉపసంహరణ

భోపాల్, జులై 20— మధ్యప్రదేశ్ సంయుక్త విధాయకదళ్ నుంచి వైదొలగడానికి కమ్యూనిస్టుపార్టీ నేడు నిర్ణయించింది.

296 మంది సభ్యులుగల మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ఒకే ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఉన్నాడు.

శ్రీ జలసూత్రం

(1 వ పేజీ తరువాయి)

అది అసంపూర్ణంగానే మిగిలిపోయినది. దానిని పూర్తి చేయవలెనని ఆయన కలలు కనేవారు

రేడియోలో ఆయన అసంఖ్యాకంగా నాటికలు, ప్రసంగాలు వ్రాశారు. "కన్యకా పరమేశ్వరి" జీవిత చరిత్రను ఆయన నాటకంగా వ్రాసి ప్రసారం చేయించారు.

శ్రీ జలసూత్రం వివిధ ఎత్తికలకు తమ రచనలను కంట్రిబ్యూట్ చేస్తుండేవారు. పెక్కు కొత్త విషయాలను పరిశీలించి "వైదికుల భాష" శీర్షికతో ఆయన వ్రాసిన వ్యాసం అమూల్యమైనది. అలాగే "అక్షింతలు" గీతాలు ఆయన కవితాచమత్కృతికి నిదర్శనాలు.

ధర్మకీర్తి విరచిత "రూపావతారము" సంస్కృత వ్యాకరణాన్ని సులభశైలిలో తెలుగులోకి అనువదించడానికి ఆయన గత ఏడాదిగా ప్రయత్నించారు. అంతే కాదు. తెలుగులో ఒక మంచి వ్యాకరణ గ్రంథాన్ని అందించవలెనని ఆయన తెలుగు, సంస్కృత వ్యాకరణ గ్రంథాలన్నింటినీ పరిశీలించారు.

ఆయన వ్రాసిన అసంఖ్యాక రచనలలో ఏ ఒక్కటీ ఇంతవరకు గ్రంథరూపంలో వెలువడకపోవడం విచారకరం. ఆయన రచన లన్నింటిని సంకలనం చేసి వేరు వేరు శీర్షికలలో గ్రంథాలుగా ప్రచురించవలసి వున్నది.

సంతాపం

నేటి ఉదయం ఇక్కడి ఆకాశవాణిలోని రచయితలు, ఉద్యోగులు సమావేశమై తమ సహచరుడు శ్రీజలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానించారు. సమావేశానికి స్టేషన్ డైరక్టరు శ్రీ అష్పాక్ హుస్సేన్ అధ్యక్షత వహిస్తూ కవిగా, రచయితగా శ్రీ జలసూత్రశాస్త్రి సేవలను కీర్తించి ఆయన మృతి ఆకాశవాణికే కాక ఆంధ్రసాహిత్యానికే చెరిది అన్నారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రోగ్రామ్స్‌ఎగ్జిక్యుటివ్ డాక్టరు జి.వి. కృష్ణరావు శ్రీ జలసూత్రశాస్త్రి మృతిపట్ల ఈ కింది సంతాప ప్రకటన చేశారు:

"ఆయన సంస్కృతాంధ్ర భాషలలో చక్కని పాండిత్యం, ఆంగ్లంతో మంచివరి తయంసంపాదించారు. నవ్యసాహితీరీతులను ఆకళించుకొని ముఖ్యంగా పద్యకవితలోని గుణావగుణాలను గుర్తించారు. దీనిని పురస్కరించుకొని ఎన్నో పారడీలను వివిధ కవులను అనుకరిస్తూ వారి కవితయందలి గుణావగుణాలను విస్పష్టంచేస్తూరచించారు. ఇవి ఆయనని చిరస్మరణీయుని చేస్తాయనడంలో సందేహంలేదు.

"ఆయన ఏది వ్రాసినా, ఏది మాట్లాడినా కొంత వైచిత్రి, కొత్తదనం, దమక్కారం కనిపిస్తూ వుండేవి. ఆయన మరణంతో ఆంధ్ర సాహిత్యలోకం ఒక సహృదయుని, మంచి రచయితను,వాగ్మిని కోల్పోయింది."

'పార్లమెంటు ఉభయ సభల సమావేశం ఏర్పాటు చేయాలి,

శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ సూచన

బొంబాయి, జులై 20— సోవియెట్ నాయకులతో రాష్ట్రపతి ఇటీవల జరిపిన చర్చల సారాంశాన్ని పార్లమెంటు ద్వారా దేశ ప్రజలకు వివరించడానికి వీలుగా పార్లమెంటు ఉభయ సభల సమావేశం జరగాలని, ఉభయ సభలలో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రసంగించాలని పార్లమెంట్‌లో పి. ఎస్. పి. గ్రూప్ నాయకుడు శ్రీ ఎస్, ఎన్. ద్వివేదీ నిన్న కోరారు.

పాకిస్తాన్‌కు ఆయుధసహాయం చేయాలని సోవియెట్ యూనియన్ విడ్డియించిన దృష్ట్యా, పార్లమెంటు ఉభయసభల సమావేశం జరగడం అత్యావశ్యకమని శ్రీద్వివేది నిన్న పత్రికాగోష్ఠిలో సూచించారు.

పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం ఒడంబడిక నుంచి, ఇండియా గుణపాఠం నేర్చుకొనవలసివున్నదని, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా విదేశాంగ విధానాన్ని సవరించాలని శ్రీ ద్వివేది ఉద్ఘాటించారు.

చంద్రునిలోని నల్లటి మచ్చ

రాయలసీమలో కరవుపై శ్రీమతి అనసూయమ్మ వ్యాఖ్య

హైదరాబాద్, జులై 20— కరవుతో పీడింపబడుతున్న రాయలసీమ ప్రాంతం చంద్రునిలోని నల్లటి మచ్చవలె, దేశానికే అన్నపూర్ణ అనిపించుకొంటున్న ఆంధ్రదేశానికి ఒక విధమైన మచ్చ అని నిన్న శాసనసభలో శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో క్షామ పరిస్థితులను గురించి మాట్లాడుతూ ఆమె ఇంకా ఇలా అన్నారు.

"కొండవీటి ప్రాంతంనుంచి వచ్చిన బ్రహ్మానందరెడ్డిగారికి, కొండవీటిరెడ్డి రాజులను గురించి శ్రీనాథ మహాకవి చెప్పిన పద్యాన్ని వినిపిస్తున్నాను," యమదూతలయిరి రాజులు, క్రమమెరుంగని దున్నలయిరి కరణా లెల్లన్.

ఈ సందర్భంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇలా అన్నారు,

"రాజు చెడ్డవాడైతే కరవు వస్తుందనే వాళ్ళు పూర్వం. రాజు ప్రతి విధులు చెడ్డవారైతే కరవు వస్తున్నదేమో ఇప్పుడు."

కేరళలో వరదలు విలయతాండవం

మృతుల సంఖ్య 48 కు పెరుగుదల: 70 వేల ఎకరాల వరి పైరు నీటిపాలు

వరద బాధితులకు ప్రధానిచే 50 వేలు సహాయం

త్రివేంద్రం, జులై 20 —

కేరళలో ఏడవ రోజు నిన్న కూడా భారీవర్షాలు కురవడం మూలంగా వరద ప్రమాదం మరింత తీవ్రమైంది. రాష్ట్రం మొత్తంగా 48 మంది మృతి చెందడంతోబాటు మరిన్ని వరి పొలాలు వరద ముంపుకు గురైనాయి.

గత అర్ధరాత్రికి ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి ఈ విషయాలు తెలిశాయి.

వరదకు గురైనవనిపోయినవారు కాలికట్ జిల్లాలోఎక్కువగా ఉన్నారు, ఆ ఒక్క జిల్లాలోనే ముప్పైఇద్దరు చనిపోయారు. కన్నూరు జిల్లాలో ఎదకొండు మంది. పాల్ఘాట్‌లో ఒకరు, అలెప్పీలో ఇద్దరు, కొట్టాయంలో ఇద్దరు చనిపోయారు.

తాజాగా అందిన సమాచారాన్నిబట్టి కొట్టాయంకు అయిదు మైళ్ళ దూరంలో వున్న కుమార్‌కంవద్ద జరిగిన బోటు ప్రమాదంలో పన్నెండు సంవత్సరాల బాలిక చనిపోయినట్టు కూడా తెలుస్తున్నది.

రాష్ట్రంలోవరదలమూలంగాజరిగిననష్టం ప్రాథమిక అంచనాలను బట్టి పంట పొలాలకు జరిగిన నష్టంతో సహా మూడున్నర కోట్ల రూపాయలు ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ త్రివేంద్రం విమాన కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్ర వ్యాపితంగా 70 వేల ఎకరాలకు పైగా వరి పొలాలు వరద నీటిలో మునిగి ఉన్నట్టు కూడా ఆయన తెలియజేశారు.

వరదల మూలంగా, ఇంతవరకు అందిన సమాచారాన్ని బట్టి ఎనిమిదివేలఇండ్లు కూలిపోయినట్టు, మరి రెండువేల ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నట్టు తెలిసిందనికూడా ఆయన చెప్పారు. పదివేలకుపైగా కుటుంబాలు నిర్వాసితులైనట్టు ఆయన తెలియ జేశారు.

కన్నూరు, కాలికట్, త్రిచూర్‌జిల్లాలు. మధ్యతిరువాన్కూరులో కిరుట్టనాడ్ ప్రాంతం బాగా దెబ్బతిన్నాయన్నారు.

ప్రధాని 50 వేల సహాయం

ప్రధానమంత్రి సహాయనిధినుంచి మరి 50వేల రూపాయలు ఇచ్చినట్టు ఆయన వెల్లడించారు.

ఈ వారం మొదట్లో ప్రధానమంత్రి 25 వేల రూపాయలు తమ సహాయనిధినుంచి పంపించారు.

కేరళలోని సమితి శిశు సంక్షేమ సంస్థ, కాలికట్, కన్నూరు జిల్లాలలోని వరద బాధితులకు ఉచితంగా ఎది లక్షల పొన్ల గోధుమ ఆహారం పంచిపెట్టడానికి నిర్ణయించింది.

పాల్ఘాట్ జిల్లాలోని పుదుకోడులో చేనేత కార్మికుల ఇళ్లుకూలిపోవడం మూలంగా ఆరు సంవత్సరాల బాలుడు చనిపోయాడు. మరి నలుగురు గాయపడ్డారు. వారం రోజులుగా ఈ ప్రాంతంలో కుంభవృష్టి కురుస్తున్నది. జిల్లాలోని నదులన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. నెమ్మారా - నెలియంపతి రోడ్డుపై కొండచరియ విరిగిపడడం మూలంగా కొన్ని గంటలపాటు రవాణా బంద్ అయ్యింది.

రాష్ట్రంలో వరదల మూలంగా జరిగిన నష్టాన్ని గురించి వేసిన ప్రాథమిక అంచనాలలో రోడ్లు, వంతెనలు, కల్వర్టులకు జరిగిన నష్టం చేర్చబడలేదు.

ప్రధాని ఆందోళన

రాష్ట్రంలో వరదల మూలంగా జరిగిన ప్రమాదంపట్ల తమ ఆందోళన తెలియజేస్తూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక తంతినిచ్చారు.

వరదకుగురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమం ప్రారంభిస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు. 50 వేల రూపాయల చెక్కును సహాయంగా పంపిస్తున్నట్టు కూడా ప్రధాని తెలియజేశారు.

రెండువారాలు ఉచితరేషన్

ఈలోగా మంత్రివర్గం నిన్న ఎర్నాకుళంలో సమావేశమై, వరదబాధితులకు వచ్చేరెండు వారాలపాటు ఉచితరేషన్ సరఫరా చేయాలని నిర్ణయించినది.

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, వరద బాధితులకు, ధనరూపంగాగాని లేక రేషన్ రూపంగాగాని సహాయం చేసే అధికారం జిల్లా కలెక్టర్లకు ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

వరదలలో నాశనమై పోయిన లేక బెడిసిపోయిన ఇండ్లవారికి ఇళ్ళ మరమ్మత్తుకోసం నూరు రూపాయల చొప్పున గ్రాంట్‌గా ఇవ్వడానికి జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వడానికికూడా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది, అంటువ్యాధులు ప్రబలకుండా వరదముంపుకు గురైన ప్రాంతాలలో వైద్య దళాలను ఏర్పాటుచేయడానికికూడా నిర్ణయించారు.

ముఖ్యమంత్రి వరదముంపుకు బాగా గురైన కాలికట్, కన్నూర్, త్రిచూర్ జిల్లాలలో పర్యటించివచ్చారు, మిగిలిన జిల్లాలలో మిగిలిన మంత్రులు పర్యటించి వచ్చారు.

వారంరోజులుగా కుంభవృష్టి మూలంగా కేరళ ధాన్యాగారం అని పేరుపొందిన పాల్ఘాట్ జిల్లాలోని నదులన్నీ పొంగి ప్రవహించసాగాయి.

కన్నూరు, కాలికట్ జిల్లాలో కనీసం నలభైవేల వరిపొలాలు నీటమునిగిపోయాయని. వీటిలో సగం పూర్తిగా నష్టమైపోయాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారులు తెలియజేశారు.

కాలికట్ జిల్లాలో అనేక పశువులు కూడా చనిపోయాయి.

శ్రీ గోపాలన్ విజ్ఞప్తి

వరదల మూలంగా కేరళలో జరిగిన నష్టాన్ని స్వయంగా చూడడానికి ప్రధాన మంత్రి వస్తారని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ మద్రాసులో ఒక విలేకరితో మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలకు కావలసిన సహాయం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే చేయలేదని ఆయన అన్నారు. కేరళలో సమీప భవిష్యత్తులో ఆహార పరిస్థితి క్లిష్టం కావచ్చునని ఆయన చెప్పి, కేంద్రం వాగ్దానం చేసిన 75 వేల టన్నులు ఇవ్వకపోతే, ఆహార సమస్య తీవ్రమౌతుందని చెప్పారు.

కేరళ వరదబాధితుల సహాయార్థం దేశంలోని మళయాళీ సంస్థలు, వ్యక్తులు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారని కూడా ఆయన చెప్పారు.

రాజస్థాన్‌లో 50 మంది మృతి

వర్షాల మూలంగాను, వరదలమూలంగాను రాజస్థాన్‌లో ఇంతవరకు 50 మంది చనిపోయారు. అన్ని కూడా ఎంతో నష్టమైంది.

డాక్టర్ లూథర్ కింగ్ హంతకుడు

అమెరికాకు తీసుకువచ్చినట్టు వెల్లడి

వాషింగ్టన్, జులై 20— డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హంతకునిగా చెప్పబడుతున్న జేమ్స్ ఎర్ల్ రేని నిన్న ఇంగ్లాండు నుంచి అమెరికా వైమానికదళ విమానంలో టెన్నెసీలోని మెమ్ఫిస్ కాంటికి తీసుకుని వచ్చినట్టు అమెరికా కేంద్రనేర పరిశోధనా సంస్థ ప్రకటించింది.

జేమ్స్‌రేని తీసుకొనివస్తున్న విమానం ఎక్కడా ఆగకుండా అమెరికాకు వచ్చినట్టు ఆ ప్రకటనలో వివరించారు.

విమానంలో"రేకు"అమెరికా కేంద్ర నేర పరిశోధనా సంస్థ ఏజంట్లు కాపలా వున్నారు.

జేమ్స్ ఎర్లేరేని నిన్న రాత్రి తుపాకీగుండు చొరడానికి వీలులేని జైలు గదిలో నిర్బంధించారు అతని ప్రతి కదలికను టెలివిజన్ కెమెరాలు వీక్షిస్తున్నవి.

(8వ పేజీ తరువాయి)

89 90 91 92 94 95 97 98 202 04 05 06 08 12 14.

డ్రాయింగ్-II : 149 50 54 55 56 58 62 64 65 67 69 71 74 75 76 77 77-ఏ 78 80 82 83 84 85 87 నుంచి 92 94 95 97 98 202 04 05 06 08 12 14.

మెకానికల్ ఇంజినీరింగ్ II :- 149 50 54 55 56 58 62 64 65 67 69 71 74 75 76 77 77-ఏ 78 80 82 83 84 85 87 88 89 90 91 92 94 95 97 98 202 05 06 08 12 14.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి పరితం తర్వాత ప్రకటితమౌతుంది: 213.

ఫస్ట్ బి. ఎల్. (న్యూరెగ్యులేషన్స్)

ఫస్ట్ క్లాస్ : 13 14
సెకండ్ క్లాస్ : 1 2 3 4 5 8 9 10 11 15.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటితమౌతాయి:
12 16

ఫస్ట్ ఎగ్జామినేషన్ ఇన్ లా (ఓల్డ్ రెగ్యులేషన్స్)

ఫస్ట్ క్లాస్ : లేదు
సెకండ్‌క్లాస్ : 17 మాత్రమే
డివిజన్ I: 30 మాత్రమే
డివిజన్ II : 21 30
డివిజన్ III : 21 మాత్రమే

బి. ఎల్. (ఓల్డ్ రెగ్యులేషన్స్)

ఫస్ట్ క్లాస్: 35 మాత్రమే.
సెకండ్‌క్లాస్: 31 32 33 34 36 37 38 39 41 43 45.
డివిజన్ I : 42 మాత్రమే.
డివిజన్ II : లేదు.
డివిజన్ III : 40 42 44.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగే తేదీ

వెంటనే ప్రకటించాలని శ్రీ అతుల్యఘోష్ సూచన

కలకత్తా, జులై 20 — పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగే తేదీని వెంటనే ప్రకటించవలసిందిగా న్యూఢిల్లీలో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను తానువత్తిడి చేయనున్నట్టు ఇండియన్ నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ అతుల్‌ఘోష్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

నిన్న సాయంత్రం ఇక్కడ నుంచి న్యూఢిల్లీ బయలుదేరిన శ్రీ అతుల్‌ఘోష్, దమ్‌దమ్ విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లోని అన్ని రాజకీయ పక్షాలతో సంప్రతించి తొలుత నిర్ణయించిన విధంగా మధ్యంతరం ఎన్నికలు నవంబర్ మూడున లేదా పదవ తేదీన నిర్వహించేవిషయాన్ని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ ప్రకటించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు.

ఎన్నికలు వాయిదా వేయాలని కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ చేసిన సూచన విషయమై అడగగా, ప్రస్తుత క్లిష్టస్థితిలో అట్టి ప్రశ్న ఉత్పన్నంకాబోదని శ్రీ అతుల్‌ఘోష్ వివరించారు.

ఎన్నికలు వాయిదా వేయాలని కాంగ్రెసు గాని ఇతర పక్షాలుగాని ఎందుకు కోరుతున్నవో తమకు అవగతం కావడం లేదని ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు.

శ్రీ పి. సి. సేన్ ప్రకటన

కలకత్తాలోని ఇంటాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ చేసిన ఏకగ్రీవ సిఫారసును సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ తోసిపుచ్చడంవల్ల ప్రదేశ్ కాంగ్రెసులో పెక్కు అపోహలకు తావు ఏర్పడినదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ఇక్కడ వివరించారు.

గాంధి శత జయంత్యుత్సవాల నిర్వహణ కార్యక్రమం

27వ తేదీన సేవాగ్రామ్‌లో జరిగే సమావేశంలో ఉన్నత సాయిలో చర్చలు

న్యూఢిల్లీ, జులై 20—గాంధీ శత జయంత్యుత్సవాలను ఇండియాలోను, విదేశాలలోను జరపడానికి సంబంధించిన కార్యక్రమాలు, పథకాలు విషయమై 27నుంచి 29వ తేదీవరకు సేవాగ్రామ్ (వార్ధా)లో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించడం జరుగుతుంది.

ఇండియాలోను, విదేశాలలోను ఉత్సవం నిర్వహణకు కార్యక్రమాలను రూపొందించడంతోపాటు, సంస్థలుసంబంధించిన అంశాలనుకూడా ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు హాజరౌతారు. గాంధి శతజయంత్యుత్సవాల జాతీయ సంఘం కార్యవర్గ సభ్యులు, 12 మంది ఉపసంఘం ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరౌతారు.

జాతీయ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. దివాకర్ ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు.

ప్రత్యేక స్మారక తపాలాబిళ్ళ విడుదలకు పశ్చిమ జర్మనీ నిర్ణయం

గాంధీ శత జయంత్యుత్సవాల సందర్భంగా ప్రత్యేక స్మారక తపాలా బిళ్ళను విడుదలచేయాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నిర్ణయించింది.

మిజో, కుకీ విద్రోహులతో భద్రతా దళాల సంఘర్షణ

తుపాకులు, మందుగుండు సామగ్రి స్వాధీనం

ఇంఫాల్, జులై 20— మణిపూర్‌లోని ఇంగ్ నాపాల్ సబ్ డివిజన్‌లో హాయ్ కోట సమీపంలో కుకీ, మిజో దుండగులకు, భద్రతా దళాలకు నిన్న జరిగిన సంఘర్షణలో రెండు సర్వీస్ రైఫిల్స్‌ను, ఒక స్టెన్ రైఫిల్‌ను, మందుగుండు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకొనడం జరిగింది.

ఇక్కడకు చేరిన మరొక అధికార సమాచారం ప్రకారం మిజో సైన్యంలో అప్పుటెంట్ జనరల్‌గా చెప్పుకొంటున్న కాంబోవాకు సహకారులగు ఇద్దరు మిజో నాయకులను ఈ నెల 16వ తేదీన సాదర్ కొండలలో భద్రతా దళాలవారు అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది

బర్మీస్ ప్రభుత్వం ఇటీవల భారతీయ అధికారులకు అప్పగించిన 22 మంది నాగ విద్రోహులను, ప్రెసిడెంట్ డిటెన్షన్ చట్టంక్రింద మణిపూర్ ప్రభుత్వం డిటెన్షన్‌లో వుంచింది. వారిలో నాగ సైన్యంలో అధికారులమని చెప్పుకొంటున్నవారు కూడా వున్నారు.

ఢిల్లీలో సోవియెట్ ఎంబసీ ఎదుట నిరసన ప్రదర్శన

17 మంది ఎస్. ఎస్. పి. వలంటీర్ల అరెస్టు

న్యూఢిల్లీ, జులై 20 — నగరంలో 144 సెక్షన్ క్రింద అమలులో వున్న నిషేధపు ఉత్తర్వులను ధిక్కరించినందుకు ఏడుగురు స్త్రీలు, ఇద్దరు పిల్లలతో సహా 17 మంది సంయుక్త సోషలిస్టు వలంటీర్లను నేడు పోలీసులు తమ కస్టడీకి తీసుకొన్నారు.

తమ దేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయాలని సోవియెట్ యూనియన్ నిర్ణయించడం పట్ల తమ నిరసన తెలుపుతూ ఒక మెమొరాండమును సోవియెట్ రాయబారికి అందజేసే నిమిత్తం బ్యానర్లు ధరించిన ఈ ప్రదర్శకులు బారా ఖంబా రోడ్డులో సోవియెట్ రాయబార కార్యాలయం సమీపంలోని సోవియెట్ సమాచార విభాగం ఎదుట గుంపులుగా కూడారు ఢిల్లీ ఎస్.ఎస్.పి. విభాగం వారు ఈ ప్రదర్శనను నిర్వహించారు.

శాంతి కాముకులైన 45 కోట్లమంది భారత ప్రజ

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం



సాలార్‌జంగ్ మ్యూజియం కొత్త భవనం

(వచ్చే బుధవారంనాడు దీనికి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం చేయనున్నారు)

ప్రపంచ ప్రసిద్ధమైన అపురూప కళానిలయం సాలార్‌జంగ్ మ్యూజియం

సంవత్సరంనాటి మాట. కడచిన ఆగస్టులో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ సాలార్‌జంగ్ మ్యూజియంను దర్శించి, దానిని క్రొత్త భవనంలోకి మార్చుటకు సిద్ధంగా వున్నారని విని, ఇంత గొప్ప కళా ప్రదర్శనశాలకు తగిన భవనం లభించనున్నందుకు సంతసిస్తున్నానని అన్నారు. ఇప్పుడు ఆయన ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి సాలార్‌జంగ్ మ్యూజియం క్రొత్త భవనానికి ప్రారంభోత్సవం చేయుటకు వస్తున్నారంటే ఆయనకు దాని పట్ల కల ఆసక్తి విదితమవుతున్నది. జులై 24వ తేదీన ప్రారంభోత్సవం జరుగనున్నది. ఈ మ్యూజియం చరిత్రలో ఈ ఘట్టం సువర్ణాక్షరాలతో లిఖించదగినది.

హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం మన దేశంలోనేకాక, ప్రపంచ మంతటా గొప్ప కళాత్మక మందిరంగా గణుతికెక్కినది. ప్రతి సంవత్సరం లక్షలాది దేశీయులు, విదేశీయులు మ్యూజియంను దర్శించి, విజ్ఞాన, వినోదాలను పొందుతున్నారు. ప్రారంభింపబడిన తర్వాత 16 సంవత్సరాలలోనే సాలార్‌జంగ్ మ్యూజియం బహుళ జనాదరణ పొందినది.

సాలార్‌జంగ్ మ్యూజియంలోని వస్తువులన్నీ మీర్‌యూసఫ్ అలీఖాన్ సాలార్‌జంగ్ III అనే ఒకే ఒక వ్యక్తి సేకరణ కావడంచెప్పుకోదగు విశేషం.

దానిలోని కళా వస్తువులు వివిధ దేశాలకు చెంది, ఆయా దేశాల నాంధిక, మత ఆచారాలను తెలుపు వస్తువుల కూడలిగా, వుండడం కూడా దాని బహుళ జనాదరణకు కారణం.

దివాన్ దేవిడి భవనంలో 1951లో ఇది జవహర్‌లాల్ నెహ్రూచే ప్రారంభింపబడింది. తర్వాత తొమ్మిది సంవత్సరాలకే సాలార్‌జంగ్ మ్యూజియంను దక్షిణ హిందూదేశపు మ్యూజియంగా గుర్తించుట తర్వాత రెండు సంవత్సరములకే మ్యూజియం కొరకు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూచే క్రొత్త భవనానికి (23-7-63 న) శంకుస్థాపన జరగడం మన దేశపు మ్యూజియమ్‌లలో సాలార్‌జంగ్ మ్యూజియంకు గల విశిష్ట స్థానమును తెల్పుచున్నది.

200 సంవత్సరాల పురాతనమైన దివాన్ దేవిడి భవనం ఎడిపోయే స్థితిలో వుండడం వల్ల మ్యూజియంలోగల కళా వస్తువుల భద్రతకు భంగం వాటిల్లింది. కనుక దానికి క్రొత్త భవనావశ్యకత కలిగినది. ఆవశ్యకతను గుర్తించి కేంద్రప్రభుత్వంవారు తగు ఆర్థిక సహాయం సమకూర్చిరి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఇంజనీర్ హజమత్ రజా సహాయం చేతను, మహారాష్ట్ర ప్రభుత్వపు ఇంజనీరగు శ్రీ జాదవ్ సహాయం చేతను నవీన పద్ధతుల ప్రకారం క్రొత్త భవనాన్ని కట్టుటకు మంచి నమూనాను తయారుచేశారు.

గత అయిదు సంవత్సరాలలో 42 లక్షల రూపాయల వ్యయంతో నాలుగు అంతస్తుల భవనాన్ని అతిసుందరంగా మూసీనదిదక్షిణపు ఒడ్డున నిర్మించారు. భవనపు ముందుభాగం చూచుటకు చాలాఅందంగాను, నవీనపద్ధతుల ప్రకారం కట్టబడినది. భవనం ముందుగల పచ్చికబయలు భవనం అందాన్ని మరింత ఇనుమడింపజేస్తున్నది.

శ్రీ
వడ్లమూడి
బాలగంగాధరరావు

గత మూడు నెలలోను మ్యూజియంలోని 43,000వస్తువులను విరిగిపోకుండాను, బద్దలు కాకుండాను క్రొత్త భవనంలోనికి మార్చివేసి, వస్తువులను దేశాలవారీగాను, తరగతులవారీగాను విభజించి, నవీన ప్రదర్శన పద్ధతుల ప్రకారం ప్రజల దర్శనార్థం కనుల ఎందుగగా అమర్చారు.

క్రొత్త భవనంలో ప్రదర్శన వివరణ

క్రొత్త భవనంలో క్రింది అంతస్తులో యూరోపియన్ దేశాలకు చెందిన కళా వస్తువులు మొదటి అంతస్తులో ఇండియా, చీనా, జపాన్, బర్మా, నేపాల్ దేశాలకు చెందిన కళా వస్తువులను ప్రదర్శించారు. రెండవ అంతస్తులో సాలార్‌జంగ్ గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు. మూడవ అంతస్తులో ఆఫీసులు, ఫోటోగ్రఫీ విభాగం, ఇంజనీరింగు విభాగం, సైన్సు లేబొరేటరీ వున్నాయి.

మొదట సాలార్‌జంగ్ వంశీయులకు చెందిన వస్తువులను అమర్చబడిన గది వుంది ఇందు ఆ వంశీయులకు చెందిన "దేవస్కూర్"చే చిత్రింపబడిన చిత్రకళా పటాలు, ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌చే మొదటి సాలార్‌జంగ్‌కు బహూకరింపబడిన వెండి టోపీ, మూడవ సాలార్‌జంగ్ కొరకు ప్రత్యేకంగా చేయబడిన గాజు వస్తువులు, ఆయనచే వాడబడిన పల్లకీలు ప్రదర్శించారు.

ఫ్రాన్స్ దేశానికి చెందిన "సెవ్రెస్" పింగాణీ వస్తువులు, టాయిరాజుల కాలానికి చెందిన బంగారు నగిషీతో చేసిన కుర్చీలు, మేజాలు, జర్మనీ దేశపు "డ్రెస్‌డెన్" ఫ్యాక్టరీలో తయారుచేసిన పింగాణీ వస్తువులు, వెడ్జివుడ్ వస్తువులు, యూరోపియన్ దేశపు పింగాణీ వస్తువుల గదిలో ప్రదర్శించారు. పింగాణీ వస్తువులమీద చిత్రించిన చిత్రపులనుబట్టి ఆయా దేశాల వేషధారణ, వారి వారి అభిరుచులు మొదలగునవి తెలిసికోవచ్చు.

యూరోపియన్ గాజు వస్తువుల గదిలో వివిధాకారాలలో చేసిన చెకోస్లోవాకియన్ కట్ గ్లాస్ వస్తువులు, వెనిస్ గాజు వస్తువులు, ఇటలీదేశపు గాజువస్తువులు, షాండ్లియర్స్ చూసేవారికి కనులుమిరుమిట్లుగొలుపుతున్నాయి

18, 19 శతాబ్దాలకు చెందిన యూరోపియన్ కాంస్య విగ్రహాలు, వివిధాకారాలతో చేయబడిన గడియారాలు కూడా యూరోపియన్ విభాగంలో వున్నాయి.

యూరోపియన్ పాలరాతి విగ్రహాలగదిలో జగద్విఖ్యాతమైన మేలి ముసుగు రెబెక్కాను ప్రదర్శించారు. రెబెక్కా సన్నని తెల్లవస్త్రం ముసుగు వేసికొనినట్టు శిల్పి మలచినాడు. ఆ మేలి ముసుగుకింద ఆమె ముఖభావప్రదర్శన, అవయవపు సొంపు పాలరాతిలో మలచుటకు శిల్పకారుడు చూపిన ప్రజ్ఞ వర్ణనాతీతం.

మేలిముసుగులో రెబెక్కా

(సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఒక శిల్పం)

జర్మన్ భాషలో "ఫాస్ట్" నాటకంలోని పాత్రలగు "మెఫిస్టోఫిస్" "మార్గరెట్టా" విగ్రహాలను కొయ్యతో చెక్కినారు, ముందు భాగంలో మెఫిస్టోఫిస్, వెనుక భాగంలో సౌమ్యత, నమ్రత ఉట్టిపడునట్టుగా చెక్కబడిన మార్గరెట్టా చూస్తేవారికి అర్థవాత్సల్యతని రూపాన్ని తలపునకు తెస్తాయి.

యూరోపియన్ తైలచిత్రకళా పటాలు మ్యూజియంలో కడు ఆకర్షణీయాలు. ఇందులోనిడ్డి, కూపర్, ల్యాండ్‌సీర్, వాటు తెనలిచో మొదలైన యూరోపియన్ చిత్రకారులచే చిత్రించిన చిత్రకళా పటాలు చిత్రించిన వారి శైలిలకును తెల్పుతున్నాయి.

క్రింది అంతస్తులోనే పిల్లల విభాగం కూడా కలదు. ఇందులో పిల్లలకు వినోదం కల్గించే విగ్రహాలు, సర్కస్ పార్టీ, స్టఫ్ చేసిన పక్షులను ప్రదర్శించారు.

మొదటి అంతస్తు మొదటి గదిలో రాజస్థాన్, మొగల్, కాంగ్రా, బసోలి, దక్కనులకు సంబంధించి చిన్న నమూనా చిత్రకళా చిత్రపులను ప్రదర్శించారు. దంతపు వస్తువిభాగంలో సన్నని దంతపు నూలుతో చేసిన దాపు, దంతపు కుర్చీలు, చీనా, జపాన్ దేశాలకు చెందిన దంత విగ్రహాలు ముఖ్యంగా చూడదగినవి.

దక్షిణ హిందూదేశ కళావస్తు విభాగంలో చోళ, విజయనగర కాలానికి చెందిన నటరాజ, పార్వతి, విష్ణు, భూదేవి, శ్రీదేవి కాంస్య విగ్రహాలు కలవు. మహాభారత, రామాయణ గాథలను చిత్రించిన కలంకారీ పరదాలు ఈ విభాగంలో కలవు.

జేడ్ విభాగం

జేడ్ గదిలో జేడ్ రాతితో కత్తుల పిడులు చేసిన కత్తులు, ఇహంగీరు, మూర్జహాన్‌లు వాడిన కత్తులు కలవు. జేడ్ పిడులలో రత్నాలను, మరకతాలను పొదిగారు, పన్నాలు పొదిగిన సాలార్‌జంగ్ కత్తి ఇందులో చూడవచ్చు. చైనా దేశానికి చెందిన కొయ్య తెరలమీద జేడ్ రాతిని అమర్చిన వస్తువులు ఇందుకలవు.

పర్షియాకు చెందిన కవదోరియన్ చిత్రించిన చిత్రపులు వివిధ శైలిలో వ్రాసిన ఖురానులు. వివిధ రకాలుగా రంగు రంగులలోనే చేయబడిన పర్షియన్ తివాసీలు తప్పక చూడదగినవి.

చైనా విభాగంలో మింగ్, సుంగ్ కాలాలకు చెందిన పెద్ద పెద్ద పింగాణీ పళ్లెములు, పెద్ద పెద్ద పింగాణీ కూజాలు కలవు. ఇక్కడి గల సెలడన్ పళ్లెముల సంఖ్య చాలా ఎక్కువ. ఇందులో విశేషమేమంటే విషాహారాన్ని పళ్లెములో పెడితే పళ్లెం రంగు మారుతుంది.

జపాన్ వస్తు విభాగంలో "సట్సుమా" పింగాణీ వస్తువులు, నిక్కో కొయ్యచెక్కడపు వస్తువులు, కుట్టువనితో చేసిన పటాలు కలవు.

గురుజాడవారి "పూర్ణమ్మ కథ"

గురుజాడ ముత్యాల సరా లన్నిటిలోను పూర్ణమ్మ కథ గొప్ప కావ్య ఖండిక. ఇతివృత్తంలో వున్న ఔచిత్యమే కాక శిల్పం దృష్ట్యా పరాకాష్ఠ నందుకున్న గేయమిది. ఏ ప్రఖ్యాత కవి అయినాసరే తన కాలంనాటి సమాజానికి దూరంగా జీవించనూ లేదు, అతని రచనలలో తత్కాల పరిస్థితులు ప్రతిఫలించకనూ పోలేదు. గొప్ప కవి లక్షణం ఏమిటంటే-ఏ ప్రధాన సమస్య తన కాలంలో సమాజ జీవితాన్ని కదలించేస్తుందో ఆ ప్రధాన సమస్య అతని కవిత్వంలో జీవనాడిగా స్పందించడం. రెండవ లక్షణం అతడు కవితా శిల్పంలో ప్రవీణుడై వుండడం.

కవి తన కాలానికి ప్రతిబింబమని, తని వ్యర్థిష్ట అని, తనకు పూర్వం ఉన్న సమాజ స్థితిగతులను మనకు కళ్ళకుకట్టినట్టు చిత్రిస్తాడని చెప్పేవి సర్వసామాన్యమైన విషయాలు, ఇందుకు విప్రతిపత్తి లేదు. అసలు సందేహం ఏమిటంటే-కవి అనాటి సమాజంలో బహుముఖ వ్యాప్తమైన ఒకానొక లక్షణాన్ని కావ్యవస్తువుగా స్వీకరించి నంత మాత్రంలో గొప్ప కవిగా గుర్తించబడతాడా? అతని కావ్యం సాహిత్య జగత్తులో నిలువగలుగుతుందా? ఇవి ఆలోచించి నిర్ణయించవలసిన విషయాలు. రచ్యన్ విమర్శకుల అభిప్రాయం ఏమిటంటే రచ్యన్ సాహిత్య విమర్శ ప్రధాన లక్ష్యం-శైలికంటే విషయాన్ని ముఖ్యంగా చర్చించడం, ఎలా చెప్పబడిందనే దానికంటె ఏమి చెప్పబడిందనే దాన్ని ముఖ్యంగా చూడడం అని. అయితే ఈ నిర్వచనం రచ్యన్ విమర్శకులకు చెల్లుబడి అయిందే మో కాని రచ్యన్ కవులు ప్రపంచ సాహిత్యంలో నిలువ గిలిగారంటే వారు చెప్పిన విషయాన్నిబట్టికాదు, వారు విషయాన్ని చెప్పిన పద్ధతినిబట్టి. ఒక్క రచ్యన్లే కాదు ఏ దేశకవులైనా శిల్ప ప్రధానంగానే సాహిత్యాకాశంలో నక్షత్రాల్లా వెలుగుతున్నారు కాని విషయ ప్రధానంగా మాత్రం కాదు. ఈ దృష్ట్యా గురుజాడనాటికీ నేటికీ కవిగా నిలబడింది అతని కవితారీతిని బట్టి. విషయరీత్యా కాదు.

గురుజాడ పూర్ణమ్మ కథలో చెప్పదలచుకున్నది ఒక స్త్రీ విషాద చరిత్రను. ఆ చరిత్రను దృశ్య ప్రాయంగా చిత్రించడానికి పేరొక కవితా ప్రక్రియను ఆయన ఎన్నుకొన్నాడు. ఆ ప్రక్రియ ద్వారానే ఆంధ్ర సాహిత్య ప్రపంచంలో కొత్త మార్గాన్ని నిర్మించాడు. ఆ మార్గం కొంత మందికి సుగమంగా తోచింది, మరికొంత మందికి దుర్గమారణ్యంగా కన్పించింది. ఎవరి సంస్కారానికి అనుగుణంగా వారికి కనిపించింది.

కవి ప్రతిభ

"మేలిమి బంగరు మెలతల్లారా;
కలవల కన్నుల కన్నెల్లారా;
తల్లులు గన్న పిల్లల్లారా;
విన్నారమ్మా యీ కథను "అంటూ ప్రారంభ మవుతుంది కావ్య ఖండిక. పూర్ణమ్మ కథలో పూర్ణమ్మ పవిత్రత స్పష్టంగా ఎక్కడా వర్ణించబడలేదు. కథా ప్రారంభంలో కవి కథను ఎవరికైతే వినిపిస్తున్నట్టు సంబోధన చేశాడో వారిలో పూర్ణమ్మ పవిత్రతను ధ్వనింపచేశాడు. ఇది శిల్ప నైపుణ్యం తెలిసిన ప్రతిభావంతుడైన కవికే తన్న సామాన్య కవులకు సాధ్యమయే విషయం కాదు.

"పూజారింటను పుట్టెను చిన్నది
పుత్తడిబొమ్మ పూర్ణమ్మ"

పూజారింట్లో పుట్టిన పూర్ణమ్మ సంప్రదాయానికి ప్రతీక. సంప్రదాయం అంటే అనుక్రమతంగా వస్తున్న గమ్యం లేని ఆచారం అని నా ఉద్దేశం కాదు. ఈ నాటి సమాజంలో శ్రీ ఆశిస్తున్న స్వేచ్ఛ, అభ్యుదయం, భార్యా భర్తలు ఒకరి కొకరై నిలవాలనే పవిత్ర వివాహ బంధం అనాడు పూర్ణమ్మ ఆశించింది అనుకోవడంలో దోషం లేదు. ఎంచేతంటే పూర్ణమ్మ వైవాహికానంతర జీవితం మనల్ని ఈ అలోదనలకు దారి తీయిస్తుంది. పూర్ణమ్మ స్త్రీగా తనొక పవిత్ర శక్తిని నమ్మింది. ఆ నమ్మకంలో ఆమెకు సంపూర్ణ విశ్వాసముంది. కొంతల నడుమ కోన, కోన నడుమ కొంను, కొంను గట్టున కోవెల, కోవెల లోపల దుర్గమ్మ వెలసింది. దుర్గను శ్రీ పవిత్రతకి, పసుపు కుంకుమలకి ప్రతీకగా తల్చింది పూర్ణమ్మ. ఆ నమ్మకంలోనే ఋతువులవారిగా వండ్లను, ఫలాలను దుర్గకు సమర్పించేది. ఈ పవిత్ర ఆరాధనతో కాలంసాగింది. పండ్లనుమించిన అందమైన నడకలు, పుష్పసౌరభాన్ని మించిన అందంతోపాటు పూర్ణమ్మలో యౌవనదశ అంకురించింది. ఇక్కడివరకు ఆమె జీవితంలో సంఘర్షణకు తావులేదు. అసలు కథ తరువాతనే ప్రారంభమవుతుంది.

"కాసుకులోనై తల్లి తండ్రి
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక
ముదుసరి మోరుకు ముడిపేశ్రి."

పూర్ణమ్మ స్వేచ్ఛను, అభ్యుదయాన్ని, పవిత్ర వివాహబంధాన్ని ఆశించిందే కాని తను నివశిస్తున్న సంఘ వ్యవస్థలో పాతుకుపోయిన సాంఘిక దురాచార దౌర్జన్యాన్ని ఎదిరించి నిలబడగలిగే విప్లవ మూర్తిత్వం పూర్ణమ్మలో లేదని పై పంక్తులు ఋజువు చేస్తున్నాయి పైనాలుగు పాదాలలోనే గురుజాడ తన కాలంనాటి సాంఘికమైన ఒకానొక దుష్ట సంప్రదాయాన్ని ధ్వనింపచేశారు. ఒక్క పూర్ణమ్మ తల్లిదండ్రులే కాక అనాడు వ్యవస్థ మొత్తంగా అదరిస్తున్న ఆచార మది.

శ్రీ
టి. ఎల్.
కాంతారావు

ధనానికి స్త్రీని అమ్ముకోవడం లడపిల్లలు గల తల్లితండ్రులకు అప్పటికిఇన్నుహక్కుగా పరిగణింపబడింది. డబ్బు గడ్డికట్టి, కాలు విదిలించి శత సహస్రానేక అహాయక స్త్రీల హృదయ వేదికలమీద కరాళనృత్యం చేస్తున్న కాల మది. హృదయగతమైన వివాహానికి, మానసికమైన ప్రేమకు డబ్బు కొంత అడ్డగా చెలామణి అవుతున్న కాల మది. పూర్ణమ్మ కథ ఒక్క పూర్ణమ్మదేకాదు. వందలాది పేలాది పూర్ణమ్మల వేదనామయ జీవితాలలోనుంచి ఏకధారగా ప్రవించిన విషాదాశ్రువుల ప్రవాహమే పూర్ణమ్మ కథ. అట్టి కల్లోలమయవ్యవస్థకు ప్రాతినిధ్యం వహించి కవితా రచన కుపక్రమించారు గురుజాడ.

తాత్కాలికమైన సమస్యలు కవితా రచనకు యోగ్యమైనవి కావని, తాత్కాలికమైన సమస్యలు తత్కాలానంతరం పోయేవే కాబట్టి వాటితోపాటు ఆ కవిత్వమూ పోతుందని గురుజాడ సాహిత్యంమీద అభిప్రాయం నెలవిచ్చినవారు కొంతమంది ఉన్నారు. ఏ కాలానికి ఆ కాలపు సమస్య తాత్కాలికమే అవుతుంది, సీతను చెరబట్టిన రాక్షసుల్ని సంహరించడం రామునికి తాత్కాలికమైన సమస్యే, ద్రౌపదిని తన తొడల మీద కూర్చునట కాహ్వానించిన దుష్ట దుర్యోధనుని తొడలు విరగగొట్టడం భీమునికి తాత్కాలిక సమస్యే." ఈ చెట్టు కలు వట్టి యీడ్చిన యా చేయి లొటుతగా బోరిలో దుస్సేనుని తను వింత వింతలు దునియలై చెదరి దూపరి యున్నగని యుదు కాడు గాక" అనే దాపా తప్తహృదయిని ద్రౌపది పరాభవ ప్రతీకారాగ్నిజ్వాల తాత్కాలికమేకదా! మరి రామాయణ భారతాలు ఇప్పటికీ కవిత్వపరంగా నిలిచాయి, కారణం? (ఆలోచిస్తారా?) సమస్య తాత్కాలికమా? కాదా? అనే ప్రశ్నలకు సాహిత్య విమర్శలో తావులేదు. సమస్యలకు శాశ్వతత్వం కలిగించే కవుల ప్రతిభనే విమర్శకులు చూడాలికాని సిద్ధాంతం, సమస్య అంటే సదరదు. అంచేత గురుజాడ తన కాలంనాటి సమస్యను తీసుకున్నప్పటికీ తన శిల్పనైపుణ్యంతో దానికి శాశ్వతత్వం కల్పించాడు అని చెప్పడం నేరం కాదు. కావనేవారితో పేచీలేదు.

పూర్ణమ్మకు ముదుసరితో వివాహానంతరం వసంతకాలం వచ్చింది. కలువలు విచ్చుకున్నాయి. చిలుకలు తమతమ గూళ్ళను వదిలాయి. కాని, పూర్ణమ్మ జీవిత వసంతంలో వడగాడ్పు ప్రారంభమైంది. పూర్ణమ్మ నూరేళ్ళ జీవితాన్ని నగలలోను, తీరులలోను విలువగట్టి కావురానికి తీసుకుపోవడానికి ఆమె భర్త వచ్చాడు. పూర్ణమ్మ తనమార్గం ఏమిటో తను నిశ్చయించి కలిగిన భావు కతకలది. కాని ఆ విషయం మనకి కావ్య ఖండికలో ఎక్కడా ప్రత్యక్షంగా కన్పించదు, సాంతంచదివిన పిమ్మట అర్థం అవుతుంది. తనదైన ఒక దృఢనిశ్చయంలో తల్లితండ్రుల పాదాలను మ్రొక్కుతుంది. వాళ్లు దీవిస్తారు. దీవెనను పుచ్చుకున్న సమ్మదుంది పూర్ణమ్మ. రాబోయే మహాభయంకర ప్రళయం ముందర ప్రశాంతి లాంటిదా సమ్మ, కాటికి కాళ్ళు చాచిన వాడికిచ్చి పెళ్ళి చేసి దీర్ఘ సుమంగళీ భవ! అంటే గారిలా దీవనం పెట్టి దెవుడా నీ మహిమ అన్నట్టుగా ఉంటుంది. పూర్ణమ్మ నిన్నులో ధ్వనించేదీ అర్థమే.

అందరి దగ్గర సెలవు తీసుకుని అత్తవారింట్లో పూజించడానికి వెళ్ళింది పూర్ణమ్మ. "పీటకటి నిండెను కొండల కోనల్...పూర్ణమ్మ ఇంటికి రాదామె" అనడంలో చీకటి విషాదాన్ని సూచిస్తుంది. పూర్ణమ్మ ఇంటికి రాకపోవడం అమెప్రాణానికి విపత్తును సూచిస్తుంది ఈ అనుమానం అత్యంత నాలుగు పాదాలలోను స్థిరపడుతుంది.

"కన్నుల రాంతులు కలువలు చేరెను
మేలిమి జేరెను మేనిపసల్
హంసల జేరెను నడకల చెవగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ."

రాబ్బ ఖండికలో ఎక్కడా పూర్ణమ్మ శారీరక సౌందర్యం వర్ణించబడ లేదు. చిట్టచివరి నాలుగు పాదాలలోనే ఒక వైపు పూర్ణమ్మ సౌందర్యం, రెండో వైపు ఆమె మరణంప్రయాణకంచేయబడ్డాయి. కళ్ళలోని కాంతులు కలువల్లో కలిశాయంటే కలువ రేపులవంటి కన్నులు కలవని, శరీరపు వర్ణం బంగారంలో కలిసిందంటే, బంగారపు శరీరచ్ఛాయ అని, నడకలు హంసల జేరాయంటే హంస నడక గలదని అర్థం కదా! ఇలా పై మూడు పాదాలలోను పూర్ణమ్మ శారీరక గుణాల్ని కలువలలోను, బంగారంలోను, హంసలలోను పోలవడం ఆమె మానసిక పవిత్రతను కూడా నిదర్శనం. ఆఖరి పాదంలో ఆమె మరణాన్ని "దుర్గను జేరెను పూర్ణమ్మ" అనడంలో కథకు పరింత విషాదాంత పరిపుష్టి కలిగింది. పై నాలుగు పాదాలు చదివి చివరి పాదం పూర్తవగానే ఒక నిట్టూర్పు విడుస్తాడు పాఠకుడు. "ఒక మహాకావ్యాన్ని చదివిన అనుభూతి మనకు మిగులుతుంది" అంటాడు శ్రీశ్రీ పూర్ణమ్మ కథ చదివి.



"యూరోపియన్ గాజు వస్తువుల ప్రదర్శన"

(సాలార్‌జంగ్ మ్యూజియం సౌజన్యంతో)

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తేది 4-8-68 నుంచి 6-8-68 వరకు మూడు దినములు తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానమునందు పవిత్రోత్సవ నిర్వహణ.

తిరుమల తిరుపతి దేవస్థానమువారు శ్రీ వెంకటేశ్వరస్వామివారికి తిరుమల దేవస్థానములో తేది 4-8-68 నుండి తేది 6-8-68 వరకు మూడు దినములు పవిత్రోత్సవము జరుపబడును. ఈ ఉత్సవము 3-8-68 తేది అంకురార్పణముతో ప్రారంభమగును.

ఈ ఉత్సవము శాస్త్రీయ పద్ధతులమీదను, సంప్రదాయ ప్రకారమున్ను హోమములు మరియు వేద పఠనములు వగైరాలతో ప్రారంభమగును. విగ్రహములకు పట్టునూలుతో తయారైన పవిత్రములు అలంకరింపబడును.

పై ఉత్సవములో పాల్గొనదలచిన గృహస్థులు తమ అర్జిత ధనము నుండి రూ. 1500/- మాత్రం (పదునైదు వందల రూపాయలు) చెల్లించినయెడల పాల్గొనుటకు అనుమతింపబడెదరు. ఇట్టి అర్జిత పవిత్రోత్సవ గృహస్థులకు గౌరవ మర్యాదలు వగైరాలన్నియు మొదటి తరగతి బ్రహ్మోత్సవ గృహస్థులవలె యివ్వబడును. ఈ సమయములో గృహస్థులు రూ. 63/- (అరువదిమూడు రూపాయలు మాత్రం) చెల్లించి, ఉత్సవమునకు మారు తిరుచి ఉత్సవము మాత్రము చేయవచ్చును. ఇది తప్ప మరి యే విధమైన ఉత్సవములు గాని, వాహన సేవలు గాని ఈ మూడు దినముల ఉత్సవ కాలములో అంగీకరింపబడవు.

తిరుపతి, తేది 2-7-68. } ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు.

మీరు మెచ్చిన రీటా సరి కొత్త ప్యాకింగ్‌లో వస్తున్నది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధిచేసుకోండి.

మీ శిరోజాలు ఏపుగా, వొత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా వుండవలెనంటే ఇంతకుమించి చేయవలసిందేమీ లేదు.

రీటా ప్రతిచోటా దొరకును

రీటా కేశ సంపదకు

బీటోకంబిని బొంబాయి కలకత్తా మద్రాసు

పుస్తకాలు

పెరుగుతూ పోయిన గాంధీజీ

గాంధీజీ సంపూర్ణ గ్రంథావళిలో ఒక సంపుటిని ప్రచురణకు సిద్ధపరచడంలో దాని సంపాదకవర్గం యథాప్రకారం ఉత్తమ ప్రమాణాలను సాధించింది. 1925 లో జన వరి 18 వ తేదీ నుంచి మే 30 వ తేదీ వరకు గాంధీజీ చేసిన ప్రసంగాల పాఠాలు, ఆయన వ్రాసిన లేఖలు, ఆయన రచించిన వ్యాసాలు, తారీచేసిన పత్రికా ప్రకటనలు మొదలైనవి ఈ సంపుటిలో వున్నాయి.

దీన్ని స్థూలంగా పరిశీలిస్తే, రెండు విషయాలు స్ఫురిస్తాయి. ఒకటి—గాంధీజీ అసాధారణ శక్తి సంపద. రెండు—ఆయన భావ వికాసం.

అశ్రుకుడైన ఒక వ్యక్తి మూడున్నర నెలలో అటు గుజరాత్ నుంచి, ఇటు కేరళ వరకు పెక్కు ప్రాంతాలలో పర్యటనచేయ డం, ఇంతగా పర్యటనలు చేస్తూ కూడా 690 పుటలకు విస్తరిస్తున్న రచనలను కొన సాగించడం, అస్పృశ్యత మొదలుకొని అహింసా సిద్ధాంతం వరకు కొన్ని వేల విషయాలను ఆ రచనలలో చర్చించడం, ఇదే సమయంలో సబర్మతీ ఆశ్రమం నిర్వ హణ మొదలుకొని, కాంగ్రెసు అధ్యక్షు డుగా దానికి సంబంధించిన వ్యవహారాల వరకు అనేక బాధ్యతలను నిర్వహించడం. ఇందుకు ఎంతటి శక్తి సంపద కావాలి? మహాత్ముడైన వ్యక్తికే ఇవి సాధ్యంకాని, పౌరుష్య మానవునికి కావు.

ఇంతకంటె కూడా అద్భుతం గాంధీజీ భావ వికాసం. ఒక్కొక్క సంవత్సరం పైబడిన కొద్దీ సామాన్య మానవుల మన స్సులు ముడుచుకుపోతుంటాయి. యవ్వన ములో విప్లవాత్మక భావాలను ప్రకటించిన పాఠు, సాంఘిక, రాజకీయ వ్యవస్థలలో పెద్ద మార్పులను కోరినవారు పోను పోను భాందనులు కావడం కద్దు. కాని, గాంధీజీ ఇందుకు పూర్తిగా విరుద్ధమైన పరిణా మాన్ని పొందాడు. ఉదాహరణకు ఈ వంచికలో కులాన్ని గురించి, కులాం తర వివాహాన్ని గురించి ఆయన అభిప్రా యాలను చూడండి. మొత్తంపై మన కుల వ్యవస్థ ఉత్తమమైంది. దాని ప్రాతి పదికలను విమర్శించడానికి వీలులేదు. అవి శాస్త్రానుగుణమైన ("సైంటిఫిక్") ప్రాతి పదికలు. హిందూ సంఘానికి అవి శాంతి భద్రతలను ప్రసాదించాయి, సుస్థిరత్వాన్ని ప్రసాదించాయి, ఈ కులాంతర వివాహాలు హర్షింపబడగినవి కావు. కుల, మత విభే దాలు లేకుండా సమస్త భోజనాలైనా తగవు, కొన్ని శుచిత్వ నిబంధనలను, ఆరోగ్య సూత్రాలను దృష్టిలో పెట్టుకొని విజ్ఞులైన పూర్వీకులు ఇట్టి భోజనాలపై ఆంక్ష విధించారు. వారిని, వారి అంశను మనం గౌరవించాలి — పరిగా ఈ మాటలకోసాక పోయినా, ఈ దారిలో 1925 లో గాంధీజీ కాదించాడు.

ఇట్టి గాంధీజీయే రెండు దశాబ్దాల తర్వాత కుల వ్యవస్థను పూర్తిగా ఖండించాడు. తన సేవాగ్రామ్ ఆశ్రమంలో వర్ణాంతర వివా హాలకు తప్ప, ముఖ్యంగా అవర్ణ, సవర్ణ వివాహాలకు తప్ప, తన సమ్మతి లభించదని ఆయన ప్రకటించాడు. అగ్ర, విమ్మతాకుల మధ్య వివాహాలకు ఆయన స్వయంగా పౌరోహిత్యం చేశాడు.

గాంధీజీ 128 సంవత్సరాలపాటు జీవిం చాలని కోరుకున్నాడు. ఆయన అంతవరకు జీవించివుంటే, ఆయన భావాలు, ఆయన విశ్వాసాలు మరింతగా విప్లవాత్మకమైన మార్పులు చెందివుండేవో? ప్రపంచ చరి త్రలో గాంధీజీ ఒక మహాపురుషుడై నందున ఆయన సంపూర్ణ గ్రంథావళిలో ఏ సంపుటిని చదివినా ఏవో కొన్ని ఆదుగు విషయాలు మనకు తెలుస్తాయి.

మాకు సమీక్షార్థం వచ్చిన మరొక గ్రంథంకూడా గాంధీజీకి సంబంధించినట్టిదే. దీనిలో శ్రీ చంద్రశేఖర్ శుక్లా గాంధీజీ జీవిత దృక్పథాన్ని వివరించాడు.

శ్రీ శుక్లా గాంధీజీ సన్నిహితవర్గానికి చెందిన రచయిత. రెండేళ్ళపాటు గాంధీజీ వార పత్రికలైన "యంగ్ ఇండియా", "నవ జీవన్"ల సంపాదకవర్గంలో పని చేశాడు. అయిదేళ్లపాటు సబర్మతీ ఆశ్రమం అధ్యాపకవర్గం సభ్యులుగా పనిచేశాడు, మరొక ఏడేళ్ళు గాంధీజీ ప్రోత్సాహంతో వెలువడిన "హరిజనబంధు" పత్రికకు ఎడిటర్‌గా పనిచేశాడు. ఏడాదిపాటు గాంధీ జీకి కార్యదర్శిగా పనిచేశాడు. ఇంతేకాక, గాంధీజీగురించి ఇంగ్లీషులో, గుజరాతీలో పెక్కు గ్రంథాలను ఈయనవ్రాశాడు. ఈ అన్నికారణాలవల్ల గాంధీజీ జీవిత దృక్ప థాన్ని వివరించడానికి ఈ ప్రత్యేకమైన అర్హత లున్నవారిలో ఈయన నొకడు.

గాంధీజీ వలుకులోనే ఆయన జీవిత దృక్పథాన్ని వివరించినా, ఇదిసేవలంగాంధీజీ సుభాషితాల సంకలనంకాదు. సందర్భాను సారంగా ఇతరుల భావాలను, విశ్వాసాలను ఉదహరిస్తూ, వారికో ఎక్కడ గాంధీజీ ఏకీభవించారో, ఎక్కడ విభేదించారో ఇది వివరిస్తున్నది. ఇప్పుడు వెలువడనున్నది ఈ గ్రంథానికి అయిదవ ముద్రణ కావడమే దీని ప్రాశస్త్యానికి ఓక ప్రబల కార్యాణం.

The Collected works of Mahatma Gandhi, vol. 26. Rs. 9/-. The Publications Division. Delhi-6.

Gandhi's View of Life by Chandrashanker Shukla. Rs. 2 50. Bharatiya Vidya Bhavan, Bombay-7.

నిర్వాసితుల సమస్య

దక్షిణ భారతానికి చెందిన మనం నిర్వాసి తుల సమస్య విస్తృతిని, దాని తీవ్ర తను, దానిలో గర్భితమైన హృదయవేదనను పూర్తిగా అర్థం చేసుకోలేము, దాన్ని ఒక "సమస్య" అనడంకంటె ఒక తుఫాన్‌గా, ఒక వరదగా, ఒక భూకంపంగా పేర్కొనడమే ఎక్కువ సమంజసం.

దేశ విభజన కారణంగా తూర్పు, పశ్చిమ ప్రాంతాల నుంచి తరలి వచ్చినవారి సంఖ్య దాదాపుగా ఒక కోటి. తమ ఇళ్ళు వాకిళ్ళు వదలిపెట్టి, పొలాలు వదలిపెట్టి, తక్కిన ఆస్తి పాస్తులను వదలిపెట్టి, కట్టుగుడ్డలతో వీరందరు లేచి వచ్చారు. వారిలో కొందరు కుటుంబ సభ్యులలో హెచ్చుమంది అన్యాయపు చావు చావగా, కొ ము మాత్రం ఎలాగో ప్రాణాలు దక్కించు కుని పారిపోయి వచ్చినవారు.

పాకిస్తాన్‌నుంచి ఒక కోటిమంది తరలి రావడం ఆస్ట్రేలియా జనాభాలో మూడింట రెండు వంతులు తరలిరావడంతో సమానం. కెనడా జనాభాతో సమానికైగా తరలి రావడంతో సరిసమానం. పైగా ఈ వచ్చిన వారు నిరాధారంగా వచ్చినందున ఒక్కొక్క వ్యక్తి ఒక సమస్య కావడం, దానితో ఒక కోటి సమస్యలు తలయెత్తడం సంభవిం చింది.

స్వతంత్ర భారతం ఆశించిన పురోగ తిని సాధించలేదని విమర్శించేవారు దేశ విభజన కల్పించిన ఈ నిర్వాసితుల మహా సమస్య సంగతిని మరచిపోవడం కద్దు. ఏ దేశ నాయకులనైనా అగ్ని పరీక్షకు పెట్ట గలిగింది ఈ మహాసమస్య. దాన్ని పరిష్కా రించడంలో మన దేశనాయకులు, ముఖ్యంగా పునరావాస మంత్రిత్వ శాఖవారు సాధించిన విజయం సామాన్యమైంది కాదు.

ఈ మంత్రిత్వ శాఖ కృషి, ఈ కృషిలో అది సాధించిన విజయాన్ని పూర్వాపరాల సమేతంగా వివరిస్తూ శ్రీ యు భాస్కరరావు ఒక గ్రంథాన్ని వ్రాశారు. "పునరావాస కల్పన గాథ" అని అర్థంవచ్చే పేరును ఆయన తన పుస్తకానికి పెట్టారు. ఇది విజం గానే ఒక విషాద గాథ, ఒక అశ్రు గాథ, ఒక అపూర్వ గాథ, ఒక మహావిజయ గాథ.

ఈ విజయం కేవలం పునరావాస మంత్రిత్వ శాఖవారి దేకాదు. దాదాపు కోటి మంది నిర్వాసితుల విజయంకూడా. గుప్పిటిలో ప్రాణాలు పెట్టుకుని, కట్టుగుడ్డలతో లేచి వచ్చిన ఆ కోటిమంది తిరిగి కాలూని నిలవడంలో, తిరిగి బ్రతుకు తెరవుకల్పించు కొనడంలో చూపిన దీక్ష, చేసిన కృషి— ఇవి ఎంతగానైనా మెచ్చుకో దగినట్టివి.

The Story of Rehabilitation by U. Bhaskar Rao. Rs. 7/- Publications Division, Delhi-6.

కార్మిక శాసనాలు

మన దేశంలో మొట్టమొదటి కార్మిక శాసనం 1881 నాటి ఫ్యాక్టరీల చట్టం; రెండవది 1901లో జరిగిన మైన్స్ (గనుల) చట్టం. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత కార్మిక శాసనాల సంఖ్య త్వరితంగా పెరి గింది. ఇండియన్ రిపబ్లిక్ అవతరణ తర్వాత మరింత త్వరితంగా పెరుగు తున్నది. దాదాపు ప్రతి పార్లమెంట్ సమా వేశంలో ఒక కొత్త కార్మిక శాసనం జర గకపోయినా, ఆ శాసనాలకు చేర్పుల మార్పుల కోసం ప్రతిపాదనలైనా తర్కుకు వస్తున్నాయి.

ప్రత్యేకంగా అధ్యయనం చేస్తే తప్ప తెలియని మేరకు కార్మిక శాసనాల సంఖ్య పెరిగింది, సివిల్, క్రిమినల్, కంపెనీ మొదలైన న్యాయశాస్త్ర విభాగాలలో కొందరు ప్రత్యేక పాండిత్యాన్ని గడిస్తూ వస్తున్నట్టు ఇప్పుడు "లేబర్ లాస్"లో కొందరు ప్రత్యేక పాండిత్యాన్ని గడించడానికి ముందుకు వస్తున్నారు.

తెలియక చట్ట విబంధనలను ఉల్లంఘిం చిన, దాని ఫలితాలను అనుభవించక తప్పదు. ముఖ్యంగా ఫ్యాక్టరీ మేనేజర్లకు, కంపెనీ మేనేజర్లకు, కార్మిక శాసనాలతో కొంతవరకు సన్నిహిత పరిచయమే ప్రస్తు తం ముఖ్యావసరంగా పరిణమించింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని "ఇన్‌స్టిట్యూట్ అఫ్ వర్క్స్ మేనేజర్స్ "అనే బ్రిటిష్ సంస్థ భారతీయ శాఖవారు కార్మిక శాసనాల విష యమై సమగ్ర పరిజ్ఞానం కలిగిందడానికి ఒక గ్రంథాన్ని కొత్తగా ప్రచురించారు.

దీన్ని శ్రీ ఎన్. కె. వార్కే ప్రచురణకు సిద్ధం చేశారు. దీనిలో కొన్ని భాగాలను ఆయన వ్రాశారు. మరి కొన్నింటిని పంక లనం చేశారు. "ఇన్‌స్టిట్యూట్ అఫ్ వర్క్స్ మేనేజర్స్" వారి పరీక్షలకు కూర్చునే వారికి ఇది పాఠ్యగ్రంథంగా వినియోగిస్తుంది. అయితే, దీని ప్రయోజనం వారికే పరిమితం కాదు. ప్రతి ఫ్యాక్టరీ మేనేజర్‌కు కార్మిక శాసనాలలో సమగ్ర పరిజ్ఞానాన్ని సంపా దించడానికి ఇది తోడ్పడుతుంది. ముఖ్య మైన పదహారు కార్మిక శాసనాల ఉద్దేశాలను, వాటిలోని విధి నిషేధాలను దీనిలో వివరిం చారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధిం చిన శాసనాన్ని కూడా దీని మలి ముద్రణలో చేర్చితే, ఈ ప్రచురణ మరి కొందరికి కూడా ఉపకరిస్తుంది.

A Handbook of Labour Legislation in India by N. K. Varkey. Rs. 20/- Lalvani Publishing House, 210, D. N. Road, Bombay-1.

అండమాన్, నికోబార్ దీవులు

అండమాన్ దీవులనగానే కొన్నేళ్ళ క్రితం వరకు మనకు భూలోక నరకం జ్ఞాపకం వచ్చేది. ద్వీపాంతర వాస శిక్ష విధింపబడిన వారిని బ్రిటిష్‌వారు అదీవు లకు పంపిస్తూ వుండేవారు. సాధారణ నేర స్థులతోపాటు దేశభక్తులను సయితం అక్కడికి వారు ఎంపించేవారు. అప్ప టిలో మలేరియా, ఇతర విషజ్వరాలు అక్కడ ప్రబలంగా వుండేవి. అక్కడికి పంపింపబడిన వారిలో పెక్కు మంది తిరిగి రావడం జరిగేది కాదు. తిరిగి వచ్చినా ఆరోగ్యం పూర్తిగా శిథిలమైపోగా, జీవచ్ఛ వాల రూపంలోనే. ఎందరెందరో దేశభక్తులు అక్కడ నరక బాధలను అనుభవించారు. అందువల్లనే భూలోక నర కానికి పర్యాయపదంగా ఆ దీవులను మనం పరిగణించడం జరిగేది.

ఆ రోజులలో ఇండియా ప్రభుత్వంలో సభ్యుడైన క్రెయిగ్ అండమాన్ దీవులను భూలోక నరకంగా కాక, భూతల స్వర్గంగా వర్ణించాడు. ఈ మాట విడ్డూరంగా తోచి నందున అప్పటిలో అండమాన్ దీవులను "క్రెయిగ్ దొరగారి స్వర్గం" ("క్రెయిగ్స్ ప్యారడైజ్") అని పెటకారంగా అంటూ వుండేవారు.

విజానికి క్రెయిగ్ మాటలో కొంత విజం లేకపోలేదు. ప్రకృతి శోభకు అండమాన్ దీవులకు, వాటి సమీపంలోగల బికోబార్ దీవులకు దీటురాగల ప్రాంతాలు ఇండియా ఉపఖండంలో లేవు. ఆ దీవులలోని అనా రోగ్య, పరిస్థితులను ఇటీవల కొంతవరకు కంట్రోల్ చేయడం జరిగింది. నిర్వాసితులు కొందరు అక్కడికి వలసవెళ్ళి, ఆ దీవుల పురోభివృద్ధికి కృషి చేస్తున్నారు. వాటి సర్వతోముఖ పురోగతికి భారత ప్రభుత్వం తగు చర్యలను తీసుకొంటున్నది.

భారత ప్రభుత్వోద్యోగిగా అండమాన్, నికోబార్ దీవులలో పర్యటన చేసిన శ్రీ బి. ఎల్. చాక్ ఆ దీవుల చరిత్రను, వాటి ప్రకృతి శోభను, వాటి ప్రస్తుత స్థితిగతు లను సమీక్ష చేస్తూ ఒక మనోజ్ఞమైన గ్రంథాన్ని రచించారు. ఒక కొత్త గ్రంథం పక్కిలో ఆయన దీన్ని వ్రాశారు. ఒక చక్కని కథవలె దీన్ని చదువుకోవచ్చు.

Green Island in the Sea by B. L. Chak. Rs. 2-75. Publications Division, Delhi-6.

దేవీ మాహాత్మ్యం

త్రాత్రిక సాహిత్యంలో దేవీమాహాత్మ్యం స్థానం అత్యున్నతమైంది. మార్కండేయపురా ణంలో అంతర్భాగంగావున్న ఈ దేవీ మాహా త్మ్యం అపౌరుషేయమైనదని శాంత్రికుల విశ్వాసం. ఋగ్వేదంలోని దేవీ సూక్తంలో దేవీ మాహాత్మ్యం బీజస్థానంగావున్నట్టు వారు చెబుతారు. అన్ని సిద్ధులకు సంబంధించిన పరమరహస్యాలు దేవీమాహాత్మ్యంలో గర్భి తమై వున్నవని కూడా వారి నమ్మకం.

తాంత్రికుల దృష్టిలో ఇంత ముఖ్యమైన దేవీ మాహాత్మ్యం అనువాదాలు ఇదివరలోనే అనేక భాషలలో వెలువడినాయి. ఇప్పుడు కొన్ని శ్రీ ఎస్. శంకరనారాయణన్ ఇంగ్లీ షులోకి తిరిగి అనువదించారు ఈయన సం స్కృతంలో పండితుడు. చిన్నతనంలోనే ఈయన దేవీమాహాత్మ్యం పారాయణ ప్రారం భించారు. ఇంతేకాక, దానిలోని విగూఢ రహస్యాలను అర్థం చేసుకోడానికి ఈయనకు శ్రీ కపాలి శాస్త్రిగారి శుశ్రూష విశేషంగా తోడ్పడింది.

మూలాన్ని ఇంగ్లీషులోకి అనువదిం డంతోపాటు శ్రీశంకరనారాయణన్ విపులమైన పీఠికను వ్రాశారు. దీనిలో తంత్ర శాస్త్రాన్ని గురించి అనేక విషయాలను వ్రాశారు. తంత్ర శాస్త్రానికి సంబంధించిన పారిభాషిక పదాలను వివరించారు. తంత్ర శాస్త్రంపట్ల భక్తి శ్రద్ధలున్నవారు ఈ ప్రచురణను ఆహ్వానిస్తారు. శ్రీ అరవిందాశ్రమానికి చెందిన "దీప్తి పబ్లికేషన్స్" వారు దీన్ని ప్రచురించారు, మద్రాసులోని గణేశ్ అండ్ కో వారు దీని ప్రతులను విక్రయిస్తున్నారు.

Glory of the Divine Mother (Devimahatmyam) by S. Sankaranarayanan. Rs. 12/- Distributors: Ganesh & Co., Madras-17.

మన దేశం

ప్రపంచం మొత్తంమీద ఉన్నతమైనవి హిమాలయ పర్వతాలని వినవిన్నారు తక్కువ. ప్రపంచం మొత్తంమీద వయ స్సుకు అవి చిన్న పర్వతాలన్న సంగతిని విన్నవారు బహుశా ఎక్కువ మంది వుండరు.

పర్వతాల వయస్సు కట్టి వలసింది కోట్ల సంవత్సరాలలో. హిమాలయాల పుట్టుకకు ముందు అది సముద్ర ప్రాంతం. సముద్ర గర్భంలో మంచి అయిదారు కోట్ల సంవత్స రాలవాడు హిమాలయాలు క్రమంగా పైకి లేచాయి. ఇవ్వటి యెత్తుకు అవి లేవడానికి కొన్ని లక్షల సంవత్సరాలు పట్టింది.

ఇప్పుడు హిమాలయాలున్న ప్రాంతం లోని సముద్ర జలాలు వల్లపు ప్రాంతాలకు ప్రవహించడానికి చేసుకున్న దారులే సింధు, గంగ, బ్రహ్మపుత్ర మొదలైన నదులన్నీ. ఈ నదులు మోసుకువచ్చిన ఒండుమట్టి ద్వారా ఏర్పడినవే సారి సీతభూములు.

కాగా, దక్షిణ భారతదేశ ఒకవాడు గోండ్వాన్ ల్యాండ్ అనే భూఖండంలో ఒక భాగం. ఈ ఖండం దక్షిణ ధ్రువ ప్రాంతానికి చేరు వగా వుండేది. ఇది ముక్కచెక్కలై పోయింది. వీటిలో ఒక ముక్క దక్షిణ భారతం కాగా, ఇంకొకటి దక్షిణ అమెరికా, మరొకటి ఆఫ్రికా ఖండం. వేరొకటి ఆస్ట్రేలియా.

అసక్తిదాయకమైన ఇట్టి విశేషాలు "ఏజి కల్ జాగ్రఫీ అఫ్ ఇండియా" అనే పేరుతో డాక్టర్ వి హెచ్. విల్సముత్తు వ్రాసిన గ్రంథంలో వున్నాయి. నేషనల్ బుక్ ట్రస్టు వారు "ఇండియా ది ల్యాండ్ అండ్ పీపుల్" అన్నే శీర్షిక కింద ప్రచురిస్తున్న గ్రంథమాలలో ఇది సరికొత్త ప్రచురణ. ఇది వరలో వచ్చిన ఈ గ్రంథమాల ప్రచు రణలలో నెలకొల్పిన ఉత్తమ ప్రమాణాలను ఈ కొత్తది కూడా అందుకొనగలిగినది. వాటి రచయితలు ఆయా విషయాలలో ప్రత్యేక ప్రవీణులు. కాని, ప్రవీణుల కోసం కాక, సామాన్య పాఠకుల కోసం వారు రచనలు చేస్తున్నారు.

Physical Geography of India by C. S. Pichamuthu. Rs. 5-25. National Book Trust, India, New Delhi-13.

కాళహస్తి దేవాలయం

ఆంధ్రప్రదేశ్‌లోని సుప్రసిద్ధ దేవాలయా లలో కాళహస్తిదేవాలయ మొకటి. ఇది ఎంత పురాతనమైనదో నిర్ధారణగా తెలియదు గాని, తిరుపతి దేవాలయం కంటె ప్రాచీన మైనదన్న జనశ్రుతి కలదు. అయితే జన శ్రుతికి, దాన్ని ప్రాతిపదికగా చేసుకొనే స్థలపురాణాలకు చారిత్రక ప్రాధాన్య మివ్వ లేము. ఏమైనా, కొందరు వాదిస్తున్నట్టు దేవాలయ నిర్మాణంక్రీస్తుకుపూర్వం మూడవ శతాబ్దిలో జరిగివుండదు. అనాటికి బహుశా మనదేశంలో నిగ్రహారాధన సయితం అంత హెచ్చుగా వ్యాపించలేదు. ఆ వ్యటి దేవాలయాల నిర్మాణం జరిగివుండడం కూడా అసుమానాస్పద విషయమే.

ఏమైనా, కాళహస్తి క్షేత్రాన్ని గురించి శ్రీ ఏ. సీతాపతి, శ్రీ పి. నాగిరెడ్డిగారు రచించినట్టిది భక్తులైనవారు హర్షించగల గ్రంథం. అయితే, దీని ధరను మూడు రూపాయలుగా నిర్ణయించి వుండవలసింది కాదు. ఏ రూపాయికో అమ్మితే, దీనికి అధికప్రచారం లభిస్తుంది.

Sri Kalahasthi Temple by P. Sitapati and P. Nagi Reddy. Rs. 3/-. Executive Officer, Sri Kalahasteeswara swamy Devasthanam, Kalahasthi, Chittoor Dt.

యూదీయుల ప్రాచీన సాహిత్యం

ప్రపంచ సాహిత్య చరిత్రను సమీక్ష చేస్తూ, "కృష్ణ చైతన్య" వరనగా కొన్ని సంపుటాలను ప్రచురిస్తున్నారు. ప్రాచీన యూదీయ సాహిత్యాన్ని గురించి ఆయనకొత్తగా రచించినట్టిది ఈ వరుసలలో నాల్గవ సంపుటి.

"కృష్ణ చైతన్య" అనేది శ్రీ కె. కె. నాయర్ మారుపేరు. ఆయన ఇంగ్లీషు సారస్వతం అభిమాన విషయంగా ఎం, ఏ. పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన విద్యా ధికుడు. సాహిత్యంలోవలె సంగీతంలో, చిత్ర, శిల్ప కళలలో అభిరుచి వున్న ప్రము ఖుడు. సంస్కృత సాహిత్య చరిత్రను ఆయన రచించారు. భారతీయ అలంకార శాస్త్రాన్ని గురించి కూడా ఒక ఉద్గ్రంథాన్ని వ్రాశారు. పెక్కు లలిత కళలపై తరచు ఆయన వ్యాసాలు వ్రాస్తూ వుంటారు. భార తీయ చిత్ర, శిల్పకళలపై ఆయన వ్రాసిన గ్రంథం త్వరలో వెలువడినున్నది.

ఇన్నివిషయాలలో, ఇంతగా పాండిత్యం సంపాదించిన శ్రీ నాయర్‌కు ఎన్నదగు రచనా పాటవం వున్నది. ఈ ప్రజ్ఞాప్రాభవా లన్నింటిని పురస్కరించుకునే ఆయన ప్రపంచసాహిత్యచరిత్ర రచనను పూలిన బృహత్కార్యక్షికి ఉద్యమించారు.

ప్రాచీన కాలంలోనే ఒక గొప్ప నాగరి కతను రూపొందించుకొనగలిగినట్టిది యూదీ యజాతి, హిందూమతం, బౌద్ధ, జైనమతాల అవిర్భావానికి మూలమైనట్టు, క్రైస్తవానికి యూదీయమతంమూలం. బైబిల్‌లో పూర్వా ర్థం పూర్తిగా యూదీయ రచన. అది మత గ్రంథమేకాదు. చరిత్రకూడా. ఋగ్వేదంలో నైనా ప్రాచీన భారత చరిత్ర కొంతవరకు లేకపోలేదు. అంతకంటె హెచ్చుగా ప్రాచీన యూదీయ చరిత్ర బైబిల్ పూర్వా ర్థంలో ("ఓల్డ్ టెస్టమెంట్"లో) వున్నది. ఋగ్వేదంలోవలె "ఓల్డ్ టెస్టమెంట్"లో కూడా కవిత్వం విశేషంగా వున్నది. చరి త్రకు సాహిత్యపు విలువను యూదీయులు కూర్చగలిగినారని శ్రీ నాయర్ చెబుతున్న మాట అక్షరాలా నిజం.

విపుల పరిశోధనలుచేసి, ప్రామాణికం గానే కాక, ప్రజ్ఞా పూర్వకంగా శ్రీ నాయర్ వ్రాస్తున్న ప్రపంచ సాహిత్య చరిత్రలో ఈ నాల్గవ సంపుటిని ఆయన మిస్టర్ ఆర్టర్ ఈసెన్‌బర్గ్‌కు అంకితం చేయడం ఎంతైనా సముచితం. ఈ అమెరికన్ ప్రముఖుడు యూదీయ జాతికి చెందిన వ్యక్తి కావడంలోనే ఈ సముచితత్వం లేదు. ఈయన మహా మేధావి, పండితుడు, సార స్వత ప్రియుడు, కళాభిమాని, రసజ్ఞుడు, అమృత హృదయుడు. ఈయన భారత దేశానికి ఆత్మీయుడు కూడా. ఈ విషయా లన్నింటిని దృష్టిలో పెట్టుకొనే ఈ రచనను మిస్టర్ ఈసెన్‌బర్గ్‌కు అంకితం చేయడం ఎంతైనా సముచితమని మేము నమ్ము తున్నాము.

Ancient Jewish literature by Krishna Chaitanya. Rs. 5/ Orient Longmans Ltd., 36 A Mount Road Madras 2.

సర్దార్ పటేల్

సర్దార్ పటేల్ దేశభక్తిని గురించి, ఆయన త్యాగనిరతిని గురించి, ఆయన ధైర్య సాహసాలను గురించి, ఆయన ప్రజ్ఞా ప్రాభ వాలను గురించి ఈనాడు కొద్దిగా చెప్ప వలసింది చెప్పగలిగింది. ఏదీలేదు. ఆయ నను జర్మన్ ఛాన్సలర్ బిస్మార్క్‌తో పోల్చడం కద్దు. కొన్ని విధాల బిస్మార్క్‌ను మించిన నాయకుడు మన సర్దార్ పటేల్.

విదేశ నాయకులతో మన వారికి పోలిక లను తెచ్చేవారు ఒక విషయాన్ని మరచి పోతూ వుంటారు. విస్తీర్ణంలో దాదాపు యూరప్ ఖండాన్ని పోలింది మన దేశం. అందువల్ల ఒక యూరోపియన్ దేశ నాయ కత్వం మన ఒక రాష్ట్ర నాయకత్వాన్ని మించిందనిచెప్పడంలో అతిశయోక్తి వున్నా కొద్దిగానేతప్ప పూనంగా కాదు.

పటేల్, బిస్మార్క్‌లనే చూడండి. జర్మనీ సమైక్య సాధనకు బిస్మార్క్ ఏక చ్ఛత్రం కిందికి తెచ్చిన జర్మన్ స్వతంత్ర రాజ్యాల సంఖ్య పదులలోనే. పటేల్ విష యంలో వరలె అవి వందల సంఖ్యకు వెళ్ళ లేదు. ఈ కార్యక్రమంలో పటేల్ సాధిం చిన విజయం పది రెట్లు హెచ్చు.

1947—50 సంవత్సరాల మధ్య ఉప ప్రధానిగా సర్దార్ పటేల్ దేశ నాయకత్వాన్ని ప్రధాని నెహ్రూతో సగం కంటె హెచ్చు గానే పంచుకున్నట్టు చెప్పవచ్చు.

ఈ మూడేళ్ళలో సర్దార్ చేసిన కొన్ని ప్రసంగాలను "అన్ ఇండియాస్ ప్రాబ్లెమ్స్" అనే పేరుతో పబ్లికేషన్స్ డివిజన్ వారు ఒక సంపుటిగా ప్రచురించారు. వాటికి మరి కొన్నింటిని కూడా చేర్చి, రెండవ ముద్ర ణను ఇప్పుడు కొత్తగా "ఫర్ ఎ యునైటెడ్ ఇండియా" అనే పేరుతో ఆ డివిజన్‌వారే వెలువరించారు, ఇది లేని గ్రంథా లయం ఆ పదంకు తగదని చెప్పవచ్చు.

For A United India. Rs. 7-50. Publications Division, Delhi-6.

పశ్చిమ గోదావరి హోమియో వైద్య సంఘం ఎన్నికలు

గణపవరం, జులై 20— పశ్చిమ గోదావరి జిల్లా హోమియో వైద్య సంఘం సమావేశం మొన్న ఇక్కడ శ్రీ కన్యకా పరమేశ్వరీ వర్తక సంఘ భవనంలో జరిగి నది. మూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ పల్ల వెంకటేశ్వర రావు. ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్. వి. ఎస్. జోగయ్య. జనరల్ కార్యదర్శి: శ్రీ కె. సర సింహమూర్తి. జాయింట్ కార్యదర్శి: శ్రీ నీరి రామరాజు, శ్రీ ఎస్. ఎస్. భూషణం. రాష్ట్ర ప్రతినిధులు, సభ్యులు: శ్రీ ఎ. సి. ఎస్. శర్మ. శ్రీ గోదే నారాయణమూర్తి.

రాశిచక్రం

రాహు	శని		బుధ, రవి, సూర్య, శుక్ర
	రాశిచక్రం		
			గురు
			కేతు

21-7-68 మొదలు 27-7-68 వరకు

గ్రహస్థితి: మేషంలో శని; మిథునంలో బుధుడు; కుజుడు 26 వ తేదీ రాత్రి 8 గంటల వరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో; కర్కాటకంలోసూర్య, శుక్రులు, సింహంలో గురువు; కన్యలో కేతువు; మీనంలో రాహువు; చంద్రుడు వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో.

వేదుకనగవప్పు, నూనె ధరలు, పట్టు సూలు ధరలు తగ్గుతవి.

మేషం: (అశ్వని, భరణి, కృత్తిక, 1 పా.)

కాలం అంతగా ప్రోత్సాహకరంగా కన బడదు. అధికారం వలుకుబడి తగ్గే సూచనలు కనబడుతున్నవి. ఈ సమయంలోమీమిత్రులు ఎవరూ సహాయం చేయరు. స్థిరాస్తి సంబం ధమయిన లేనాదేనాలలో దిగకుండా ఉండ డం మంచిది. డబ్బు విపరీతంగా చేతి నుంచి వదలిపోతుంది. ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగ, వ్యాపారా లలో నిరుత్సాహకరంగా ఉంటుంది. 26, 27 తేదీలలో ప్రయాణాలు, విద్యా వ్యాసం గాలు.

వృషభం: (కృత్తిక 2 పా. రోహిణి, మృగశిర 1, 2, 3. పా.)

కోర్టు కచేరీ వ్యవహారాలలో ఈ వారం డబ్బు బాగా నలుగుతుంది. అయితే, కొంత అనుకూల పరిస్థితి కనబడుతుంది. పెద్ద హోదాలలో ఉండేవారు, మీకు లోబడిపో స్తారు. ఈ వారం స్థిరాస్తి, ఇతర అదాయ మార్గాలు వృద్ధి అవుతవి సంఘంలో ఆడంబర గౌరవాలు పెరుగుతవి. విద్యావ్యాసంగాలలో దాగా హుషారుగా ఉండాలి. తలలో గాయాలు వంటి బాధలు ఏర్పడే సూచనలున్నవి. 22, 23 తేదీలలో వృత్తి ప్రోత్సాహంతంగా ఉంటుంది.

మిథునం: [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీరు పైన పెట్టుకొన్న పెద్ద బాధ్యతలు నిర్వహించడానికి తగిన మనుష్య సహాయం అమరుతుంది. డబ్బు, హోదాగల వ్యక్తులు మద్దతు ఇస్తారు. పిల్లల విద్య; ఉద్యోగం, శుభకార్యాలు. ఈ విషయాలలో మీ ప్రయ త్నాలు నెరవేరేటందుకు దారులుకనబడుతవి. ధర్మ సంస్థలలో ప్రధాన బాధ్యతలు వహిం చవలసి వస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం చిక్కు సమస్యలు తలయెత్తు తవి. 26, 27 తేదీలలో వాద, వివాదాలలో విజయం, డబ్బురాబడికి అవకాశాలు.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

మీ రాశికి ఈ వారం గ్రహబలం ఎక్కువ అనుకూలంగా వుంది, ఉద్యోగ అధికారాలలో అభివృద్ధి వస్తుంది. వ్యాపార లలో ఈ వారం అంతగా లాభం ఎదురు చూడడానికి వీలులేదు, వారాంతంలో విజయవంతమయిన దూరపు ప్రయాణాలు సాగుతవి. బంధువులు. మీరు తలపెట్టే శుభకార్యాల విషయంలో సహాయంచేస్తారు. పిల్లల, విద్య, ఆరోగ్య విషయాలలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది. 25, 26 తేదీలలో సంఘ గౌరవం: పెద్ద బాధ్యతలు.

సింహం: (మఘ. పుబ్బ. ఉత్తర 1 పా.)

మీరు పటుంబ సమస్యల విషయంలో గాని వ్యవహార విషయాలలో గాని, ఎదుటి వారిని ఒప్పించడానికి ప్రయత్నిస్తే అను కూలం జరగదు. మి మ్ము లను అడుగు ముందుకు సాగనివ్వరు. అయినా, మీరు మీ నిర్ణయం ప్రకారం కార్యక్రమం సాగించుకొని పోవాలి, అప్పుడప్పుడూ అడ్డుతగులుతూ ఉంటారు. నిందిస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం లాభం తక్కువ. శ్రమ, ఖర్చులు ఎక్కువ.

"పంతాలు - పట్టింపులు" లో గీతాంజలి

చిత్ర సమీక్ష :

"పంతాలు - పట్టింపులు"

మనది భారతదేశం. ఈ దేశంలో అనేక భాషలు. మన పొరుగునవున్న మరాఠీ దేశంలో జరిగిన ఒక చిన్న గాథనే ఈ చిత్రంగా రూపొందించారు.

ఈ చిత్రంలో కథా నాయకుడు మురళి (శోభన్‌బాబు). తండ్రి పేరుపడ్డ గొప్ప సంగీత విద్వాంసుడు. తన కళా ప్రతిభ తన తోటో అంతరించిపోతుందనే అపేదనలోనే లయన కన్నుమూశాడు. తండ్రి కన్నుమూసిన తర్వాతగాని కొడుకు కన్ను తెరవలేక పోయాడు. తన పరిస్థితిని గురించి చింతించాడు. తండ్రి అంతిమదినాడు కావాలని ఇల్లు విడిచి వెళ్ళి దేశదేశాలు తిరిగాడు. గొప్ప నాట్యాచార్యుడయ్యాడు. తన విద్యరో ఒక నర్తకిని తయారుచేసి అమెను పేరుప్రఖ్యాతులలోకి తీసుకువచ్చాడు. పెద్దపెద్ద ప్రదర్శనలు యిచ్చాడు. చివరకి ఆ నర్తకి (లీలాగాంధి) తోనే తాను పోటీపడవలసి వస్తుంది.

ఆ నర్తకిని ఓడించి తన పంతం నెగ్గించుకోవాలనే పట్టుదలతో ఇంటికి వస్తాడు. తల్లి అంతులేని ఆనందంతో మురిసిపోయింది. తన నిశ్చయాన్ని చెల్లెలు (రమాప్రభ) బావ (రమణారెడ్డి) అమ్మ (మాలతి) లతో చెప్పి ఒప్పిస్తాడు.

ఇంతలో ప్రక్కన జరుగుతున్న దొమ్మరాటలో మల్లాయి (గుమ్మడి)అతడి కూతురు జిమ్మి (వాణిశ్రీ) సోని (గీతాంజలి) నృత్యం

"భాగ్యచక్రం"లో సరోజాదేవి

చేస్తూవుంటారు. అక్కడకువెళ్ళిమురళివారిని చూచిముగ్ధుడై వారిని తన దిబ్బతోమెప్పించి, ప్రదర్శనలు యివ్వడానికి ఒప్పిస్తాడు. పెద్దది జిమ్మికి చెల్లెలు అంటే విపరీతమైన ప్రేమ, అక్క చెల్లెళ్ళు ఒక్కరేనా అన్నట్టుగా వుంటారు. అయినా, జిమ్మి కొంత నాడు స్వభావం కలది. సోనికి కొద్దిగా ఉడ్రేరు ఎక్కువ. అయితే, శరీరాలువేరు అయినా మనస్సు మాత్రం ఒక్కటే. ఇంతలో మొదటి నర్తకిల్లి (భానుదేవి) పుత్రపన్ని మల్లాయిని తనవైపుకు తిప్పుకొని వున్నవి లేనివి చెప్పి మురళిని, జిమ్మి, సోనీలను వేరుచేస్తుంది.

కాని, గుమ్మడు ఆశయాన్ని సిద్ధింపజేయడం కోసం తడిని సయితం లెక్కచేయుంటా వారిద్దరు బయటకు వస్తారు. మల్లాయి కోపం పట్టలేక పోలీసులను పట్టిస్తాడు. కోర్టువరకు పోరుంది. కోర్టులో మురళి గెలుస్తాడు. మల్లాయికిఇంకా ద్వేషం, కోపం ఎక్కువ అవుతాయి.

కోర్టులో మురళిని చెళ్ళ చేయడంటాడు అంటుంది జిమ్మి. కాని, అక్కడ తెలియ పండా సోని మురళిని ప్రేమిస్తుంది. ఇద్దరి ప్రేమకు అడ్డుచెప్పలేకపోతాడు మురళి. ఇంతలో అసలు నర్తకి పోటీకి వస్తుంది. నిజం తెలుసుకున్న అక్క చెల్లెళ్ళకు ఒకరిమీద ఒకరికి కోపం వస్తుంది. సోని విడిపోయి నర్తకివైపు చేరుతుంది. మురళి వివాహం దగ్గర పడులోంది. అమ్మకు తానే పెళ్ళికూతురును తెస్తానని, పెళ్ళి సమయానికి వస్తానని చెబుతాడు మురళి.

నాట్య పోటీ ప్రారంభమవుతుంది. జిమ్మి గురువును నమ్మి స్టేజిపైకి చస్తుంది. గెలిచి పేరు నిలబెడతాను అంటుంది. నర్తకి ఓడిపోతుంది. సోనివచ్చి నన్నుగెలవమంటుంది. ఆమె నృత్యం ప్రారంభిస్తుంది. ఇద్దరు ఒకరికొకరు పోటీపడి ఎవరుగొప్ప అని చూస్తూవుంటారు. ఇంతలో మల్లాయి త్రాగి మురళిని చంపడానికి కత్తితీసుకుని స్టేజి వద్దకు వస్తాడు, కత్తి విసురుతాడు. అది విసవళాక్కు రెండవకూతురు సోనికి తగిలి మరణిస్తుంది. జిమ్మి మురళిల వివాహం జరుగుతుంది.

ఇందులో మురళిగా శోభన్, జిమ్మిగా వాణిశ్రీ, సోనీగా గీతాంజలి ఎవడుగొప్ప అన్నట్టు ఒకరికొకరు పోటీపడి నటించారు. వీరితో లీలాగాంధి కూడా పోటీపడినట్టు నటిస్తుంది. ఇంక రమణారెడ్డి, గుమ్మడి, మాలతి, భానుదేవి మొదలైనవారు తమ పాత్రలకు జీవంపోశారు. వినిశెట్టి సంభాషణలో చురుకుదనం వుంది. పెండ్యాల నాగేశ్వరరావు కమ్మని సంగీతం అందించారు. శ్రీ లక్ష్మణ్‌గోరే ఫొటోగ్రఫీ కన్నులపండువుగా వుంది.

కథలో కొత్తదనం వుంది. నృత్యాలు మనోహరంగా వున్నాయి. ముగ్గురమ్మాయిల మధ్య ఒకబ్బాయి నలిగి పోవడం కనుక ప్రేక్షకులను ఆకట్టుకునే పన్నివేశాలు అనేకం వున్నాయి. శ్రీ తిలక్ దర్శకత్వంలోని ప్రతిభ ప్రతి ఫ్రేములోను కనిపిస్తుంది. అన్నిరకాల ప్రేక్షకులను ఆకర్షించే ఈకళాత్మక చిత్రం నిర్మాత శ్రీ దగ్గుపాటి లక్ష్మీనారాయణబాదరి కాగా, ఆంధ్రలో దీన్ని పూర్ణాదు విడుదలచేశారు.

—భరద్వాజ

జయశ్రీ లక్ష్మి పిక్చర్స్

సుందరలాల్ నహాతా, దూండి కలసి నిర్మించే చిత్రం దాదాపు పూర్తిఅయింది, తమిళంలో విజయవంతమైన "తంగై" ఈచిత్రానికి ఆధారం. ఈ చిత్రంలో కృష్ణ, చంద్రకళలనాయికానాయకులుగానటిస్తున్నారు. వీరుగాక ముక్కామల, రాజబాబు, విద్యశ్రీ, రామ్మోహన్ ముఖ్య పాత్రలలో వున్నారు.

సంభాషణలు: అప్పలాచార్య, కెమెరా: వి. అర్. స్వామి. సంగీతం: చలపతిరావు, దర్శకత్వం: మల్లికార్జునరావు. రిలీజ్: ఈస్టిండియా.

విజయవాడలో సినిమాలు

విజయా	భలే మొనగాడు
వినోదా	చల్లనినీడ
అప్సరా	లక్ష్మీనివాసం
జైహింద్	చుట్టరికాలు
దుర్గాకళామందిరం	రాము
అలంకార్	మరిగుండాలు
రామా	అత్తగారు కొత్తకోడలు
ఈశ్వర్	కాంతినివాసం
మారుతి	మన సంసారం
శేష్‌మహాల్	బ్రహ్మచారి
సరస్వతి	పంతాలు పట్టింపులు
రాజకుమారి	చిన్నారి పాపలు
శ్రీనివాస్	షికార్
నవరంగ్	ది కిల్లింగ్ బాటిల్
లీలామహల్	కౌన్ బాడ్ ఇన్ ఆఫ్రికా

సింగరాయకొండ పరాశర భారతి కాన్వెంటు స్కూలులో రాజనాలకు, కృష్ణకుమారికి జరిగిన సన్మానంలో స్వాగతం చెబుతున్న శ్రీ జె. మదనగోపాలరావు

"జీవితబంధం"

మమతలు ముఖ్యంగాని, మతాలతో నిమిత్తం లేదని నిరూపించే చక్కని కథను ఇతివృత్తంగా గొని ఏ. ఎన్. సి. ఫైనాన్సియర్స్ సమర్పించే మరుగా ఫిలింస్‌వారి "జీవితబంధం" చిత్రం ఈ నెల 27 న విజయవాడ ఈశ్వరమహల్‌లోను, ఆంధ్ర, రాయలసీమలలో మరి 20 కేంద్రాలలోను మోహన్ ఫిలింస్ వారి ద్వారాను, తెలంగాణాలో శ్రీ బాలాజీ పిక్చర్స్ (సికింద్రాబాద్) వారి ద్వారా విడుదల కానున్నది. శ్రీ ఎం. ఎస్. గోపీనాథ్ డైరెక్టు చేసిన ఈ చిత్రానికికథ, మాటలు, పాటలు విద్వాన్ రాజశేఖర్ వ్రాయగా శ్రీ పంటసాల సంగీతం సమకూర్చారు.

కాంతారావు, రామకృష్ణ, చలం, త్యాగరాజు, రాజులోచన, గీతాంజలి, హేమంత, సూర్యకాంతం, రాజనాల, శోభన్‌బాబులు ఈ చిత్రంలో నటించారు.

"బంగారు పంజరం"

దర్శక పితామహులు శ్రీ బి.ఎన్. రెడ్డి దర్శకత్వంలో వాహిని పేరిట "బంగారు పంజరం" అయిదురీళ్లపైగా పూర్తి అయింది.

శోభన్‌బాబు, వాణిశ్రీ, ముఖ్య నటులయితే జానియర్ శ్రీరంజని, త్యాగరాజు, కాకరాల, రాని కొండలరావు మొదలగువారు సహనటులలో వున్నారు పాలగుమ్మి పద్మరాజు రచన, ఛాయ మణి, దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటలు. సాలూరి రాజేశ్వరరావు. గోపాలం సంగీతం సమకూర్చుతున్నారు.

"కుంకుమభరిణ"

చిన్నీ బ్రదర్స్‌వారు "సతిసక్కుబాయి" "సతి సుమతి" తర్వాత ఇపుడు "కుంకుమ భరిణ" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు సగానికి పైగా చిత్రం పూర్తి అయింది.

ఈ చిత్రంలో అంజలిదేవి, రాజశ్రీ, కాంతారావు, శోభన్‌బాబు, రాజనాల,ఆనంద మోహన్ ముఖ్యపాత్రలలో వున్నారు.

సంభాషణలు : సముద్రాల (జూనియర్), సంగీతం : ఆదినారాయణరావు, దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య: నిర్మాత: శ్రీ చిన్నారావు. స్టూడియో: వీనస్.

"కలిసొచ్చిన అదృష్టం"లో కాంచన, ఎన్. టి. రామారావు

చిత్రజ్యోతి

ఎన్. టి. ఆర్ - సుశీల పాడిన డ్యూయట్

ప్రతిమా ఫిలింస్ సాంఘిక చిత్రం నిర్మిస్తున్న రామరావు షూటింగ్ జరుపుకుంటోంది. శాస్త్రి నగర్‌లోని "లేక్‌వ్యూ" భవనంలో ఏడు రోజులు, నాలుగు రాత్రులు జరిగిన షూటింగ్‌లో ఎన్. టి. రామారావు,షీలా, భూతిపాళ, శాంతకుమారి, రాజబాబు, జ్యోతిలక్ష్మి, మిస్టర్ మద్రాస్ (రామకృష్ణ) పాల్గొన్నారు. మౌంట్‌రోడ్‌లోని బాలా షా కంపెనీ అవరణలో ఒక హత్యాదృశ్యం చిత్రీకరించారు. మిస్టర్ మద్రాస్ (రామకృష్ణ) పాల్గొన్నారు. ప్లేదాక్ పి, సుశీలలోపాటు ఎల్. టి. ఆర్, బాలా స్వయంగా ఈ పాటలో కృష్ణ కలపడం ఓ ప్రత్యేకాకర్షణ :

విజయా గార్డెన్స్‌లో ఎల్.ఆర్. ఈశ్వరి పాడిన కోసరాజు వ్రాసిన పాట మరొకటి రికార్డుచేశారు. "మాస్కో నా రాజా మాస్కో...వయసుంది, సొగసుంది, పల్లె మాలిన వయసుంది" అంటూ సాగే గానాన్ని ఎల్. ఆర్. ఈశ్వరి మంచి హుషారుగా ఈ పాట పాడింది. 40 వాయిద్యాలు ప్రమోగించి రః రికార్డింగ్ టి. వి. రాజు చలాకీగా నడిపారు. ఈ పాట రాజబాబు, ఆనంద మోహన్‌లపై చిత్రీకరించబడుతుందన్నారు. దర్శకుడు ఎస్.డి. లాల్. ఆడిపాడినపాట మగ వారిపై చిత్రీకరణ ఏమిటీ అనే ప్రశ్నకు "అదే ఈ దృశ్యంలో ఓ తమాషా, రాజబాబుచేసే కొంటెపనుల్లో ఇదొకటి. ఆనందమోహన్‌ను ఓ ఆటపట్టిస్తాడు ఈ పాటలో రాజబాబు" అన్నాడు దర్శకుడు లాల్. చకచక సాగిపోతున్న ఈ చిత్రం ఆగస్టు నెలాఖరుకు పూర్తికావచ్చు నని అంటున్నారు.

టి. వి. రాజు సంగీత దర్శకుడు, లోట కళ, ప్రసాద్ ఛాయ, నృత్యాలు చిన్ని సంపత్. గోవిందస్వామి కూర్పు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత - దర్శకుడు ఎస్. డి. లాల్. కో-ప్రొడ్యూసర్ : కోటేశ్వరరావు, ఈ చిత్రాన్ని ఆంధ్రలో డోరీ, సీడెడ్‌లో నవభారత్, నైజాం దివ్యదత్తా వారు విడుదల చేయగలరు.

గర్భవతిగా నాగేష్

కీలుగుర్రం నిర్మాణ కళకం పూర్తయ్యేలోగా ఒక చిన్న తమాషా చిత్రాన్ని తెలుగు నాట విడుదల చేయదలచి శ్రీపతి కృష్ణదేవీ మూడు వింతలున్న మూడు మూటల పేరిట చిత్రాన్ని ఎ. వి. ఎం. స్టూడియోలో తయారు చేస్తోంది. నాగేష్ గర్భిణీ శ్రీగా, జయలలిత రుపాకీ పిల్లగా కొంకొల్లలుగా నవ్వించి, నవ్వించే ఈ చిత్రం ఈ నెలాఖరుకు 'రెడీ' అవుతుంది. దీనికి సంగీతం సమకూర్చుతున్నారు.

"లక్ష్మీనివాసం"లో భారతి, రామ్మోహన్

చిత్రసమీక్ష: "లక్ష్మీనివాసం"

డబ్బు విలువ తెలిసినవాడు సుబ్బయ్య. కట్టుగుడ్డలతో ఆ నగరానికివచ్చి, కష్టపడి లక్షలు ఆర్జించాడు. పట్టిలో నుంచి బంగారాన్ని తీడుగల వ్యాపారి. ఫ్యాషన్లకు, విలాసాలకు దాసులై పోయిన భార్య, కుమార్తె, కుమారులకు బుద్ధిచెప్పడానికి ప్రయత్నించి, విఫలుడై, తిరిగి కట్టుగుడ్డలతో కానగంత లకువెళ్ళి అక్కడ కూడాడబ్బు సంపాదించి తిరిగి ధన వంతుడవుతాడు.

అయన భార్య శారదకు వయసు మళ్ళిన కళ్ళజోళ్లన్నా, పడవులన్నా, పేరుప్రతిష్ఠలన్నా, హుంకారాలు వేయించుకోవడమన్నా పెద్ద. తనను మహిళా మండలి ప్రెసిడెంటుగా ఎన్నుకున్నామని ఆ మండలి సభ్యులు వచ్చి, పూలమాలవేస్తే (వెలఅయిదు రూపాయలు) ఉప్పితప్పిబ్బయి వారికి 50 వేల రూపాయల చెక్కిచ్చిన వెర్రిబాగుల తల్లి. పున్న డబ్బంతా పోతే, బుద్ధితెచ్చుకుని భర్తతో పాటు కానగంతలకు వెళ్ళి విస్తళ్ళు, దీపుస్తు అమ్ముకుంటుంది.

చంద్రం సుబ్బయ్యగారి పెద్దబ్బాయి, బి. కామ్. ఆనర్స్ డిగ్రీ సంపాదించిన, మొద్దబ్బాయి కిందే లెక్కు. సినిమా పిచ్చివాడు. రిపోర్టులను చెంటపేసుకుని మొదటిరోజుమొదటి ఆటసినిమాలపేరుతూ వేలాదిరూపాయలు ఖర్చుచేస్తాడు. తమవద్దనే ఒకప్పుడు గుమస్తాగా పనిచేసి. ఇప్పుడు ఆరు లక్షలకు అధికారి అయిన గోపాలం గారి కుమార్తె ఆశ వల్ల విరాళోపహతమైన అతని జీవితంలో ఆశాంకురం ఏర్పడుతుంది.

రాజు సుబ్బయ్యగారి రెండవ అబ్బాయి. నాటకాల పిచ్చి, సోడాల కొట్టులోనే ఎనిమిది పందల రూపాయలు వద్దు చెట్టినబడుద్దాయి. ఒక అహాయకురాలివి గర్భవతిని చేసి, బాధ్యత భరించవలసి వచ్చేసరికి "కలిగించడం పురుషుల వంతు, కనిపెంచడం స్త్రీల వంతు" అని తప్పించుకుంటాడు.

కల్పన సుబ్బయ్యగారి ఏకైక పుత్రిక. ఫ్యాషన్ల పిచ్చి. గిరి అనే మోసగాడి వలలో పడింది, అతనికి ఇదివరకే పెళ్ళయిందని, తన డబ్బుకోసం తనను ప్రేమిస్తున్నట్టు నటిస్తున్నాడని తెలుసుకోలేక పోతుంది. చివరికి తనను రక్షించ వచ్చిన గోపాలం గారి అబ్బాయికి మనసిస్తుంది.

గోపాలంగారి అబ్బాయి (శోభన్‌బాబు) తండ్రిపలె బుద్ధిమంతుడు. ఫ్యాషన్ల మోజులో మోసగాళ్ళ వలలో పడిన కల్పనను రక్షించి, ఆమె ప్రేమకు పాత్రుడవుతాడు.

గోపాలంగారి అమ్మాయి (వాణిశ్రీ) సుబ్బయ్యగారి పెద్దబ్బాయి దారితప్పుకుంటే దారిలో పెట్టి అతనిని ఒలవి, వలపించుకుంటుంది.

ఇన్ని విభిన్నమైన పాత్రలలో, "కళ్ళ కద్దుకుందే కలకాలం వుంటాను. విసిరి కొడితే ఇంట్లో వుండ"నన్న ధనలక్ష్మి సూక్తిని బలపరుస్తూ, ఆడదైనా, మగవాడైనా అతిగొప్పలుపోయి, డబ్బును మంచి నీళ్ళ ప్రాయంగా ఖర్చుపెడితే చివరకు మిగిలేది "భవతి భిక్షాం దేహి" అని చక్కగా నిరూపించే చిత్రం వీనస్ సమర్పించి కంబైన్స్ వారి లక్ష్మీనివాసం.

సుబ్బారావు నాటకాలిచ్చిన ఈ చిత్రంలో ఒక హైలైట్.

కాని పడదోసిన జీవితసత్యాన్ని చాడే సుబ్బయ్య పాత్రను ఎస్. వి. రంగారావు చక్కగా నిర్వహించారు. తనపాత్ర మొదటి సగం అంతంలేదేదికి కొత్త తరహా పాత్ర. దాన్ని ఆమె బాగా పోషించింది. చంద్రంగా కృష్ణ, రాజుగా సర్వనాథం, గోపాలం కనూరుపు, కుమార్తెగా శోభన్‌బాబు, వాణిశ్రీ, కల్పనగా భారతి, గిరిగా రామ్మోహన్ తమ పాత్రలను అనర్హుల మేరకు చక్కగా నిర్వహించారు. శ్రీ కె. వి. మహాదేవన్ సంగీతం బాగుంది. ఆరుద్ర సంభాషణలురసవత్తరిని కలిగిస్తాయి. శ్రీ వీరమాదనేని మధుసూదనరావు దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో నవయుగవాడు విడుదల చేశారు.



"బంగారు సంకెళ్ళు"లో జ్యోతి, రాధిక

బంగారు గాజులు

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ తరపున శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి తీస్తున్న "బంగారు గాజులు" చిత్ర నిర్మాణం పూర్తి అయింది. సూత్రమైన కథ, చక్కని ఛాయా గ్రహణం వీనుల కింపైన సంగీతంతో నిండైన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, భారతి, విజయనిర్మల, గీతాంజలి, రేలంగి, సూర్యకాంతం, పద్మనాభం, నాగభూషణం, రమాప్రభ ప్రభృతులు నటిస్తున్నారు. సి. ఎస్. రావు దర్శకత్వాన, పినిశెట్టి సంభాషణలతో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మి ఫిలిమ్స్ వారు విడుదల చేస్తారు.

సప్తస్వరాలు

టి. ఎల్. కాంతారావు సమర్పిస్తున్న హోమ్ ఫిలింస్ జానపద చిత్రం "సప్తస్వరాలు" గోల్డెన్‌లో రూపొందుతోంది. భారీ సెట్స్, అపురూపమైన దుస్తులు, చక్కని కథ ఈ చిత్రాధారాలు. దానికి తగ్గట్టు వివిధ భూమికల్లో రమించే ప్రముఖ తారాగణం నట విశిష్టత, టి. వి. రాజు సంగీతం ముఖ్యాలంకరణలు. కాంతారావు, రాజశ్రీ, భూతిపాళ, పద్మశ్రీ వి. నాగయ్య, సత్యనారాయణ, రాజబాబు, సూర్యం తెరవైన, దిటూరి, వేదాంతం రాఘవయ్య, టి. వి. రాజు, అన్నయ్య, బి. జి రావ్, బి. ఎస్. కృష్ణ, చెంచురామయ్య తెరవెనక ఈ చిత్రపోషకులు. సంగీత ప్రధానమైన ఈ సరస జానపదం సర్వాంగకారశోభితంగా రూపొందుతోంది.

మరొక డిటెక్టివ్ చిత్రం

ప్రముఖ వలనచిత్ర దర్శకుడు శ్రీ ఎస్. డి. లాల్ ప్రతిమా ఫిలిమ్స్ సంస్థ పేరిట అపరాధ పరిశోధక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రోగద తెలుగుపాటలను, ఇంగ్లీషుపాటను రికార్డు చేశారు. ఈ చిత్రానికి రచయిత్రి శ్రీమతి లత సంభాషణలు వ్రాస్తున్నారు. కళ శ్రీ అర్. కె. షణ్ముగం, పాటలు: దాశరథి, సి. నారాయణరెడ్డి, సంగీతం. టి. వి. రాజు, కళ: తోట వెంకటేశ్వరరావు, కూర్పు- గోవిందస్వామి, దర్శకత్వం: ఎస్. డి. లాల్. ముఖ్యపాత్రలలో రామారావు రాజనాల, రాజబాబు, షీలా (చెమ్మీన్) జ్యోతిలక్ష్మి మున్నగువారు వున్నారు.

"గుణదాస్"

రోహిణి ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న "గుణదాస్" చిత్రం షూటింగ్ ఇటీవల మద్రాసులోని వీనస్‌స్టూడియోస్‌లో ప్రారంభమైనది. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూలులో ఎస్. వి. రంగారావు, చంద్రమోహన్, భూతిపాళ, చంద్రకళ, విజయలలిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. వీదురాక చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రలలో కె. వి. చలం, గుంటూరు వెంకటేశ్, సారథి, సీతారాం, నిర్మల, హరగోపాల్, సి. హెచ్. ఎస్. ఎస్. శర్మ, నందగోపాల్ బి. ఆర్. చౌదరి, చిరంజీవి ఎ. వి. రాధ వున్నారు. శ్రీ ఆర్. వి. ఎస్. శర్మ ఈ చిత్రానికి కథ సమకూర్చుతున్నారు.

సంభాషణలు : వీటూరి. శ్రీ సాలూరు హనుమంతరావు సంగీతం : కళ : శ్రీ భాస్కర్. ఛాయ : ఎ. అర్. కె. మూర్తి. కూర్పు : శ్రీ ఎస్. ఎస్. ప్రకాశం స్క్రిప్ట్ శ్రీ పి. చంగయ్య. సహదర్శకుడు : కేశవరావు. దర్శకుడు : వి. సుబ్రహ్మణ్యం. నిర్మాణ, నిర్వహణ శ్రీ ఐ. నాగేంద్రరావు.

మరొక క్రయిమ్ చిత్రం

"మొనగాళ్ళకు మొనగాడు" తర్వాత మోడరన్ థియేటర్సువారు తెలుగులో నిర్మిస్తున్న క్రయిమ్ చిత్రంలో ప్రధాన పాత్రలకు రామ్మోహన్, రాజశ్రీ, కాంతారావు, కృష్ణకుమారి, త్యాగరాజు, రామదాసు, విజయలలిత వగైరా ఎన్నుకోబడ్డారు. మే నెలాఖరులో ప్రారంభించిన ఈ చిత్రాన్ని ఆగస్టులో విడుదలచేయాలని నిర్మాతల సంకల్పం.

"పంతులమ్మ"

తమిళంలో "టీచరమ్మ" పేరిట నిర్మించబడి ప్రస్తుతం తమిళనాడులో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న చిత్ర కథ ఆధారంగా కౌముదివారు "పంతులమ్మ" అనే చిత్రాన్ని కిందటి నెలలో ప్రారంభించారు. చిత్రానికి మాటలు, పాటలు, నిర్మాత, కవి : శ్రీ ఎం, ఎస్, రెడ్డి, ఇందులో తమిళంలో వాణిశ్రీ పోషించిన పాత్రను వాణిశ్రీయే ధరిస్తుంది. ముఖ్యభూమికలలో రామ్మోహన్, శోభన్‌బాబు, రేలంగి, షీలా, తదితరులు. సంగీతం : వేణు. దర్శకత్వం: కె. కాటేశ్వరరావు.

ప్రేమలు - పెళ్లిళ్లు

"మావదిన", "అత్తగారు-కొత్తకోడలు" చిత్రాలను నిర్మించి, విజయమొందిన యువ నిర్మాత శ్రీ కె. బాబూరావు కల్పనా చిత్ర బ్యానర్‌లో "ప్రేమలు-పెళ్ళిళ్ళు"అనే చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

"బంగారు గాజులు"లో నాగేశ్వరరావు, సూర్యకాంతం, రేలంగి

హిందీ చిత్రవార్తలు

'కహీఁదీన్ కహీఁరాత్'

బంగారం దొంగ రవాణా చేసే ఒక గ్యాంగును విచ్ఛిన్నం చేయడానికి కంకణం కట్టుకున్న పోలీసు అధికారి సూరజ్ తానే దొంగగా మారి, వారి రహస్యాలను కనుగొనడంలో ముందు హీరో అనే నర్తకితో ప్రేమలోపడి, ఆ తర్వాత చిన్ననాటి ప్రియురాలు ఫూనమ్‌దు కలుసుకొని, మరింత ప్రమాద స్థితులలో ఆ గ్యాంగ్ లీలా మట్టుపెట్టినదీ ఎరుపించే శ్రీ కృష్ణా ఫిలిమ్స్‌వారి 'కహీఁదీన్‌కహీఁరాత్' కలర్ హిందీ చిత్రంలో దిక్పాల్, సజన, హెలెన్, ప్రాణ్, నదీరా, జుబ్లీ. జానీవాకర్ ప్రధాన పాత్రధారులు. దర్శకుడు. నిర్మాత సంగీతం: ఓ. పి. నయ్యర్. వైరైటీపిక్చర్స్ వారిద్వారా అగస్టులో విడుదలకానున్న చిత్రమిది.

"దాలడ్"

దర్శక నిర్మాత సుందర్‌సుహాల్ సుందర్ ఫిలిమ్స్ బ్యానర్‌కింద నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీచిత్రంలో ఉత్తేంద్ర, జీనత, మహమూద్ ప్రముఖపాత్రలు నిర్వహించారు. మహమూద్ భార్లిదాస్లిలా నటించడం ఈ చిత్రంలో స్పెషల్ అట్రాక్షన్. సంగీతం: చిత్రగుప్త, వైరైటీ విడుదల.

"నిల్‌కమల్"

మనోజ్‌కుమార్, వహీదా, రాజకుమార్, శశికళ, మెహమూద్ మున్నగు వారిలో కల్పనాలోక్ వారు నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం నిల్‌కమల్. నిర్మాత పన్నాలాల్ మహేశ్వరి, దర్శకుడు రామ్ మహేశ్వరి సంగీతం :రవి,ఛాయాగ్రహణం: ఫిమిమిశ్రీ. వైరైటీవారి ద్వారా సెప్టెంబర్‌లో విడుదలకానున్న చిత్రమిది.

దునియా

వైజయంతిమాల, దేవానంద్, ప్రేమ్ చోప్రా, జానీవాకర్, బలరాజ్ సాహిని మున్నగువారితో సైమ్ ఫిలింస్ వారు నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం "దునియా" శ్రీ తాపినేని ప్రకాశరావు దర్శకుడు. సద్మశ్రీలు శంకర్ జైకిషన్‌లు సంగీత దర్శకులు. విజయవైరైటీ.

"సబ్ కా దస్తాద్"

సంజీవ్ కుమార్, అస్రాని, హనీఫ్, షేక్‌పుల్‌కార్, మీనాక్షి, రాజ్ పురోహిత్, హెలెన్, మున్నగు వారిలో ఆర్. ఎం, అల్, ప్రొడక్షన్స్‌వారు అల్, రవోర్ దర్శకత్వంలో నిర్మించిన హిందీ చిత్రం "సబ్ కా దస్తాద్" అతి త్వరలో ఆంధ్ర, సీడెడ్‌లో గోల్డ్ వంగోర్ ఎంటర్ ప్రయిసెస్(విజయవాడ.1) ద్వారా విడుదల కానున్నది. ఈ చిత్రానికి గజేంద్ర సంగీత దర్శకుడు.

లిస్రీ రసమ్

స్వర్గీయ సైలేంద్ర ఇమేజ్ మేకర్స్ ద్వారా శ్రీ దాదా భట్టాచార్య దర్శకత్వంలో నిర్మించిన చిత్రం "లిస్రీరసమ్" రాష్ట్రపతి అవార్డు పొందింది. ఈ చిత్రం హీరోయిన్ అనే అందిదానికి, హీరాదాస్ అనే నర్తకికి మధ్య నడిచిన ప్రణయగాథను వివరిస్తుంది.

రాజ్‌కపూర్, జీనత్ అమాన్, మదన్ పురీ, ఇఫ్తికార్ అహమ్‌ఖాన్, దీనానాథ్, నదీరా, చమన్‌లాల్ ముస్కురియా నటించిన

"రాజయోగం"లో సత్యనారాయణ

చిన ఈ చిత్రానికి శంకర్ జైకిషన్‌లు సంగీత దర్శకులు. విజయసారథి ఫిలిమ్స్ ద్వారా ఆంధ్రలోను, పోజల్ పిక్చర్స్ (గుంతకల్లు) ద్వారా రాయలసీమలోను విడుదలకానున్న చిత్రమిది.

ఘర్ కీ చిరాగ్

హరినిత్రాంజ్ ఫిలింస్ పేరిట హిందీచిత్ర సీమలోని నటులు జగదేవ్ ఛాంబ్రీ,వహీదా రెహమాన్, ధర్మేంద్ర, దిక్పాల్, బలరాజ్ సాహిని, చాంద్ ఉస్మాని, మోహన్ చోటి, ఇంద్రాణీముఖర్జీ, దేవ్‌కుమార్, అలీ భట్టాచార్య మాస్టర్ అజయ్, మాస్టర్ రతన్‌లాల్ నిర్మించినహిందీచిత్రం 'ఘర్‌కీ చిరాగ్' బొంగరాలాగ సమాధానము వివరిస్తుంది. ఖాదీర్‌ఖాన్ కథ. గోవిందమూనిస్‌హాలలు వైవిధ్య పాటలు,మదన్‌మోహన్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రం ఆంధ్రలో విజయసారథిఫిల్మ్స్ వారిద్వారా త్వరలో విడుదల కానున్నది.

గమనిక

గత ఆదివారం సినిమా పేజీలో "కలసి వచ్చిన అదృష్టం" చిత్రం హైకోర్టు డిస్ట్రిబ్యూటర్లు విక్రయదారులకు వారపాటున జరిగింది. ఇదా ఫిలిమ్స్ అను సంస్థలకాన వలసినంగా మనవి.



"బస్తీలో భూతం"లో ఒక సన్నివేశం

శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలిమ్స్ నిర్మాత శ్రీ ఎ. కె. పి. సుబ్రహ్మణ్యం దర్శకుడు శ్రీ కె. ఎస్. గోపాలకృష్ణలో ఒక చిత్రం సరించి ముచ్చటిస్తున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఇ., బి. టెక్. పరీక్షా ఫలితాలు

బాపట్లలో, జూలై 20—

1968 మే, జూన్ మాసాలలో జరిగిన బి. ఇ., బి. టెక్. పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర యూనివర్శిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రకటిస్తున్నారు.

బి. ఇ. మూడవ సంవత్సరం

సివిల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష : 670 71 77 84 86 91 94 96 700 01 12 53 59

థీరీ

అడ్వాన్సుడు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, డ్రాయింగ్ : 674 75 78 80 82 83 87 88 93 97 99 706 09 10 11 15 17 20 21 32 36 39 41 44 46 48 50 51 52 54 55 56 57 58 60 65.

మాథమాటిక్స్-V : 674 75 80 82 83 87 88 709 10 11 15 17 20 21 28 36 44 46 48 51 52 54 నుంచి 58 60 62 66

మాథమాటిక్స్-VI : 680 82 97 709 17 24 36 48 52 56 69

ఫిజిక్స్ iii : 675 78 80 83 87 88 96 99 706 09 10 11 15 17 20 21 32 36 41 44 46 48 50 51 52 54 55 56 58

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్ i : 675 78 87 97 99 706 09 10 15 17 20 23 36 41 44 46 48 50 51 52 54 55 56 57 58 60 66 69.

హైడ్రాలిక్స్: 674 75 78 80 82 83 87 93 97 99 706 09 10 11 15 17 20 21 32 36 41 46 48 50 51 52 54 55 56 57 58.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ i : 678 82 83 86 93 97 99 706 09 10 11 17 20 21 32 36 44 46 48 51 54 57 58 63 66

సర్వేయింగ్ ii : 674 75 80 83 87 88 99 706 09 10 11 15 20 21 36 44 51 54 నుంచి 58 64

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ : 674 75 78 80 82 83 87 88 93 97 99 706 09 10 11 15 17 20 21 36 39 41 44 46 48 50 51 52 54 55 56 57 58 60.

మెకానికల్ టెక్నాలజీ : 674 75 78 80 82 83 87 88 93 97 99 706 10 11 15 17 20 21 32 36 39 41 44 46 48 50 51 52 54 56 57 58 60.

ప్రాక్టికల్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ :—674 75 78 80 82 83 87 88 93 97 99 706 09 10 11 15 17 20 21 32 39 41 44 46 48 50 51 52 54 55 56 57 58 60.

హైడ్రాలిక్స్ : 674 75 78 80 82 83 87 88 93 97 99 706 09 10 11 15 17 20 21 32 36 39 41 44 46 48 50 51 52 54 55 56 57 58 60

ఫిజిక్స్ iii : 772 80 86 87 89 94 801 14 15 16 20 23 24 28 41 44 45 48 50 55 70 72 73 78 79 80 82 83 88 91 92

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 772 77 78 80 86 87 89 801 02 05 14 15 16 20 23 24 28 41 44 45 46 50 55 70 72 73 78 79 80 82 83 88 91 93

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 772 73 77 78 80 86 87 89 94 801 02 05 14 15 16 20 23 24 28 44 45 46 50 55 70 72 73 78 79 80 82 83

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటితమౌతాయి: 813 871 884.

మెకానికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష : 804 06 07 10 12 13 16 17 18 23 24 30 33 36 40 41 42 43 47 49 51 54 55 56 57 58 60 63 76 77 80 81 82 85 87 90 95 99 1004 06 07 11 13 15 18 19 20 21

థీరీ

ఎకనామిక్స్ : 903 08 09 14 20 25 29 32 34 35 37 38 44 45 46 50 53 64 69 72 74 75 79 83 84 86 88 89 91 92 93 97 98 1000 02 08 09 14 16 17.

మాథమాటిక్స్ v : 903 08 09 14 20 21 22 25 27 29 31 32 35 37 38 44 45 46 50 53 64 65 72 73 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 16 17

మాథమాటిక్స్ vi : 903 08 09 20 22 25 27 29 32 35 37 38 44 45 46 50 53 64 65 68 72 74 75 79 83 84 88 89 91 62 93 97 98 1000 02 08 14 16 17

ఫిజిక్స్ iii : 903 08 09 14 20 21 22 25 27 29 31 32 34 35 38 44 45 46 53 68 72 73 74 75 79 83 86 88 89 91 92 93 97 98 1000 02 08 09 14 16 17 22

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్: 903 08 20 25 27 32 35 37 38 45 50 64 83 84 88 89 92 1014 16 17 22 24

ఫ్లూయిడ్ మెకానిక్స్: 908 09 14 22 25 27 29 32 44 46 50 53 64 65 71 74 75 86 88 91 92 93 94 97 1000 02 09 16 17 22 23 26 27 28

అప్లయిడ్ థర్మోడైనమిక్స్ i: 903 09 14 20 22 25 32 35 37 38 44 45 46 50 53 74 75 79 83 86 89 92 93 97 98 1000 02 09 14 16 17

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ i : 903 08 09 14-20 21 22 25 27 29 31 32 34 35 37 38 44 45 46 50 53 64 65 70 71 72 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 17 22 25.

డిజైన్, డ్రాయింగ్ ఆఫ్ మెషిన్ మెంబర్స్ I : 903 08 09 14 20 21 27 31 35 37 38 44 45 46 50 71 నుంచి 75 79 83 84 86 88 89 91 93 94 97 98 1000 02 08 09 14 16.

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ : 903 08 09 14 20 21 22 25 27 29 32 34 35 37 38 44 45 46 50 53 72 73 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 16 17

అప్లయిడ్ థర్మోడైనమిక్స్ 1 : 903 08 09 14 20 21 22 25 27 29 31 32 34 35 37 38 44 45 46 50 53 64 65 72 73 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 16 17.

ఫ్లూయిడ్ మెకానిక్స్: 903 08 09 14 20 21 22 25 27 29 31 32 34 35 37 38 44 45 46 50 53 64 65 72 73 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 16 17,

వర్క్‌షాప్ ప్రాక్టీస్-III : 903 08 09 14 20 21 22 25 27 29 31 32 34 35 37 38 44 45 46 50 53 64 65 72 73 74 75 79 83 84 86 88 89 91 92 93 94 97 98 1000 02 08 09 14 16 17.

ఈదిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తాడు : 996

ఎలెక్టివ్‌గా మెరైన్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష : 1030 32 34.

థీరీ

ప్రిన్సిపల్ ఆఫ్ ఎకనామిక్స్, మారిటైమ్ లా : 1029 31 33.

మాథమాటిక్స్ V : 1029 31 33.

మాథమాటిక్స్ VI : 1029 31 33 35

ఫిజిక్స్ iii : 1029 31 33.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 1029 1031

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 1029 31 33

అప్లయిడ్ థర్మోడైనమిక్స్ 1 : 1029

మాత్రమే

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ 1 : లేదు

డిజైన్, డ్రాయింగ్ ఆఫ్ మెషీన్ మెంబర్స్ 1 : 1029 31 33

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్: 1029 31 33

అప్లయిడ్ థర్మోడైనమిక్స్ 1 : 1029 31 33

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 1029 31 33

వర్క్‌షాప్ ప్రాక్టీస్ III : 1029 31 33

ఎలెక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష : 1036 37 38 40 41 42 43 44 45 48 49 50 52 53 54 56 59 60 61 62 64 65 66 70

థీరీ

ఎకనామిక్స్ : 1036 47 51 55 57 58

మాథమాటిక్స్ v : 1039 51 55 57 58

మాథమాటిక్స్ VI : 1047 51 55

ఫిజిక్స్ III : 1039 47 51 55 57 58

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 1039 47 55 57 58

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ I: 1039 47 51 55 57 58 71

మెకానికల్ టెక్నాలజీ : 1039 47 51 15 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ I: 1039 47 51 55 58 71.

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్: 1039 47 51 55 57 58.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్: 1039 47 51 55 57 58.

వర్క్‌షాప్ ప్రాక్టీస్ ii: 1039 47 51 55 57 58.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి: 1046 63 67.

బి. ఇ. IV - సివిల్

పూర్తి పరీక్ష : 1072 73 77 79 81 83 87 89 91 93 94 96 97 98 100 02 04 05 06 07 08 09 10 11 12 13 19 23 24 25 29 36 38 41 43 44 46 48.

థీరీ

ఇంజనీరింగ్ ఎకనమిక్స్, అక్కౌంటెన్సీ : 1075 76 78 80 85 86 90 103 15 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47.

మాథమాటిక్స్ vii : 1075 78 80 90 115 16 20 22 26 28 32 34 35 37 40 42 45 47 51

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థీరీ ఆఫ్ స్ట్రక్చర్స్ II 1075 78 80 86 90 103 20 22 26 28 31 32 35 37 42 45 47

హైడ్రాలిక్స్, హైడ్రాలిక్ మెషినరీ : 1075 76 78 80 90 103 20 22 26 28 31 32 35 40 42 45 47.

ఇంజనీరింగ్ జియాలజీ: 1075 76 78 80 85 86 90 103 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ II: 1075 76 78 80 86 103 15 16 17 18 22 28 31 32 35 37 40 45 47.

సర్వేయింగ్ III : 1075 76 78 80 85 86 90 103 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47,

ఎస్టిమేటింగ్, క్వాంటిటీ సర్వేయింగ్ : 1075 78 80 85 86 90 103 20 26 42.

జిరిగేషన్ డాన్స్, హార్బర్స్: 1075 76 78 80 85 86 90 103 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47

ప్రాక్టికల్స్

హైడ్రాలిక్స్ : 1075 76 78 80 85 86 90 103 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47

జియాలజీ : 1086 90 103 20 22 26 28 31 32 35 37 40 42 45 47.

సర్వేయింగ్ III :—1075 76 78 80 85 86 90 103 20 22 26 28 31 32 34 35 40 42 45 47.

స్ట్రక్చర్స్ :—1075 76 78 80 85 103 20 22 26 28 31 32 34 35 37 40 42 45 47.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటితమౌతాయి: 1074 99 1118_ఎ. 33

ఎలెక్ట్రికల్

